
epaper.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
బుధవారం 23 ఆగస్టు 2017



20

పర్యావరణం సరే...
పరిహారం మాటేమిటి?
కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేకరణలో నిలదీసిన నిర్వాసితులు



యాదాద్రి-భువనగిరి జిల్లా రాయిగిరిలో ప్రజాభిప్రాయ సేకరణలో ఆందోళన చేస్తున్న నిర్వాసితులను అడ్డుకుంటున్న పోలీసులు 2

పోలీసు శాఖలో పరస్పర బదిలీలకు
గ్రీన్‌సిగ్నల్
సెప్టెంబర్ 8 వరకు గడువు

పలువురికి లబ్ధి 20

మార్కెట్ల నిర్మాణాలు 45 రోజుల్లో పూర్తి చేయాలి
మంత్రి హరీష్‌రావు

టౌన్ ప్లానింగ్ అవినీతి కహానీ

పైసలు కొట్టు...
అనుమతి పట్టు



ఆంధ్రజ్యోతి నిఘా

- మున్సిపాలిటీల్లో చేయి తడపనిదే కదలని ఫైళ్లు
- నిబంధనలు పట్టని అధికారులు
- ఇష్టారాజ్యంగా వెలుస్తున్న అక్రమ కట్టడాలు
- అందరూ పైరవీకారులే!
- మితిమీరుతున్న కౌన్సిలర్ల జోక్యం
- ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు

జిల్లాలోని మునిసిపాలిటీలు, నగర పంచాయతీల్లో అక్రమ కట్టడాలు ఆకాశాన్నంటుతున్నాయి. నిబంధనల ప్రకారం ఒక అంతస్తుకు అనుమతి తీసుకొని అంతకు మించి నిర్మాణాలు చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. వీటిని అడ్డుకోవాల్సిన టౌన్‌ప్లానింగ్ విభాగం లంచాల మత్తులో జోగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. పైసలిస్తే ఏ పని కావాలన్నా చేసిపెడతారని, అదే మామూలు ఇవ్వని ఫైళ్లను అసలు ముట్టుకోరన్న అపవాదును మూటగట్టుకున్న ఈ విభాగం అధికారులు అందుకు తగ్గట్టుగానే వ్యవహరిస్తున్నారు. ఇక కొందరు కౌన్సిలర్లు పైరవీకారులుగా అవతారమెత్తి వారి పరిధిలో ఏ నిర్మాణం జరిగినా అనుమతి కోసం అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ఫలితంగా ఎలాంటి నిబంధనలు పాటించకుండా పట్టణాల్లో ఆకాశ హర్మ్యాలు వెలుస్తున్నాయి.

స్ప్రెడ్‌లో...



కరుణించని
కల్యాణ లక్ష్మి

షాదీ ముబారక్‌దీ అదే పరిస్థితి • 5 నెలలుగా అందని సాయం

(నల్లగొండ టౌన్)

పేదింట్లో ఆడపిల్ల పెళ్లికి ఆసరాగా ఉండాలని ప్రభుత్వ ప్రవేశ పెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎండమావిగా మిగులుతున్నాయి. వివాహం జరిగి నెలలు గడుస్తున్నా సహాయం అందడం లేదు. ఈ పథకాలకు చెల్లించే మొత్తాన్ని ఇటీవల ప్రభుత్వం భారీగా పెంచినా, నిధులు సకాలంలో విడుదల కాక వేలాది మందికి డబ్బులు అందడం లేదు. ఈ ఏడాది ఏప్రిల్ నెల నుంచి ఈ పెంపు వర్తించగా, నాటి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో ఒక్కరంటే ఒక్కరికి కూడా సాయం అందలేదు. 20

కామ్రేడ్ల
మరో ప్రయోగం
- టీ-మాస్ పేరుతో మరో వేదిక
- వెనుకబడిన వర్గాల నాయకత్వంలో ముందుకు
- నేడు నల్లగొండలో ప్రారంభ సభ
- హాజరు కానున్న తమ్మినేని, గద్దర్ 7

సిగరెట్లను
అమ్మేశారా!
దుండగుల కోసం రాచకొండ పోలీసుల ముమ్మర వేట 3

- జాతీయరహదారిపై భద్రత డొల్ల
- పని చేయని సీసీ కెమెరాలు
- కనిపించని పెట్రోలింగ్ వాహనాలు
- రెచ్చిపోతున్న దోపిడీ దొంగలు
- అక్రమాలకు అడ్డాగా హైవేలు

జాతీయరహదారులు నేరాలకు అడ్డాగా మారుతున్నాయి. దోపిడీలు, దొంగతనాలు, లేదంటే హత్యలు నిత్యకృత్యమయ్యాయి. హైవేపై పోలీసుల నిఘా, పెట్రోలింగ్‌లోని డొల్లతనాన్ని ఇటీవల జరుగుతున్న వరుస సంఘటనలు కలవరపెడుతున్నాయి. 8



హైవేపై జాడలేని
నిఘా

అన్నదమ్ముల హత్య



- కురంపల్లిలో దారుణం
- వేటకొడవళ్లు, గొడ్డళ్లతో నరికివేత 3
- భూతగాదాలే కారణం

హత్యల
కలకలం
పెరుగుతున్న విష సంస్కృతి 6

భూమిపై రిజర్వాయర్లు భద్రమేనా?



దేశంలో ఎక్కడైనా నదీ ప్రవాహక ప్రాంతాలు, వాగులు, లోయల ప్రాంతాలో నీటి ప్రవాహాలు ఉన్న చోట రిజర్వాయర్లు నిర్మించారు. ప్రస్తుతం వాగులు కూడ లేని ప్రాంతంలో 50 టీఎంసీలు, 11.89 టీఎంసీల రిజర్వాయర్లు నిర్మాణం చేస్తున్నారు. అయితే ఇవి భద్రతా పరంగా పటిష్టంగా ఉంటాయా? అన్న అంశపై శాస్త్రీయ అధ్యయనం చేయాలన్నారు. గోదావరి జలాలను గొలుసుకట్టుగా షామీర్‌పేట వంటి చెరువులకు మళ్లిస్తే ఎక్కువ ప్రయోజనం. నవాబుల కాలం నుంచి సాగు చేస్తున్న రైతులకు న్యాయం చేయాలి.

- కొమ్మిడి నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, భువనగిరి

మీ వెంట నేనుంటా..



కరువుతో అలమటిస్తున్న.. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లో గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లు, కాళేశ్వరం ప్రాజెక్టుతో సస్యశ్యామలం అవుతుంది. భూగర్భ మట్టం పెరుగుతుంది. ఫ్లోరిన్ పీడ విరుడగ అవుతుంది. రైతులకు న్యాయంగా పరిహారం అందించాలని సీఎం ఆలోచన. ముంపు గ్రామాల స్థానంలో పునరావాస గ్రామం నిర్మిస్తాం. నవాబుల భూముల్లో కబ్జా ఉన్న రైతులకు కూడ పరిహారం అందించడానికి రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవాలి. నేను నేను మీతోను ఉంటా. నిర్వాసితులు అధైర్యపడవద్దు.

- పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్యే, భువనగిరి

పరిహారమా? పరిహాసమా?



కాళేశ్వరం ప్రాజెక్టుపై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో మాట్లాడుతున్న కలెక్టర్

ఆంధ్రజ్యోతి, యాదాద్రి: గోదావరి జలాలకు జిల్లాకు మళ్లించడానికి కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్మించనున్న బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్ల పర్యావరణ ప్రభావాలపై అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి మంగళవారం భువనగిరి మండలం రాయిగిరిలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని గంధమల్ల, వీరారెడ్డిపల్లి గ్రామస్థులు బహిష్కరించగా.. బస్వాపూర్ ప్రాంత ప్రజలు, నీటిపారుదల రంగం నిపుణులు, 12మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పక్షాలు పాల్గొని తమ అభిప్రా యాలు తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణానికి.. పర్యావరణ ప్రభావంపై తమకేమీ అభ్యంతరాలు లేవని, నిర్వాసితులకు పునరావాసంపై స్పష్టత ఇవ్వాలని అందరూ కోరారు. ఈ ప్రాజెక్టుపై పర్యావరణ ప్రభావంపై ఏ ఒక్కరూ తమ అభిప్రాయాన్ని వెల్లడించలేదు. నిర్వాసితులకు న్యాయం చేయనట్లయితే బాధతులకు అండగా నిలిచి పోరాడతామని పలువురు నాయకులు స్పష్టం చేశారు.

బహిష్కరించిన గంధమల్ల గ్రామస్థులు..

తుర్కపల్లి: కాళేశ్వరం ప్రాజ్టెపై మంగళవారం యాదాద్రి జిల్లా పరిధిలోని రాయగిరి గ్రామంలోని సోమ రాధాకృష్ణ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ మండలంలోని గంధమల్ల గ్రామస్థులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి బహిష్కరించారు. తమ గ్రామాల్లో గ్రామసభ ఏర్పాటు చేసి ప్రభుత్వం ఇచ్చే పరిహారంపై స్పష్టమైన హామీ ఇచ్చి పునరావాస చర్యలు చేపట్టిన తరువాతే భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలని భూ నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. పునరావాస చర్యలు చేపట్టాకే భూ సేకరణ చేయాలిరిజర్వాయర్ నిర్మాణంతో ఊరు భూములు అన్ని పోతున్నాయి. కాబట్టి ప్రభుత్వం భూ నిర్వాసితులకు పునరావాస చర్యలు చేపట్టాకే భూ సేకరణ పనులు చేపట్టాలి.

పోలీసుల నడుమ ప్రజాభిప్రాయ సేకరణ

భువనగిరి రూరల్ : కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి వస్తున్న పలువురిని పోలీసులు లోపలికి అనుమతించలేదు. దీంతో ప్రభుత్వ అధికారుల, పోలీసుల వైఖరిని నిరసిస్తూ ఫంక్షన్‌హాల్ ఎదుట నిర్వాసితులు బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసుల ప్రహారా నడుమ ముంపు గ్రామాలకు సంబంధం లేని వ్యక్తుల నుంచి కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిందని నిర్వాసితులు ఆరోపించారు. వారికి మద్దతుగా సీపీఎం, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.హాల్‌లో స్థలం లేదని నిర్వాసితులను పోలీసులు అడ్డుకోవడంతో ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం జరిగింది. ప్రభుత్వ తీరును నిరసిస్తూ పలువురు నిర్వాసితులు అక్కడినుంచి వెళ్లిపోయారు. నిరసన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహాంగీర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగరావు, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, ముంపు గ్రామాల నిర్వాసితులు ఉన్నారు.



బస్వాపూర్ రిజర్వాయర్ సామర్థ్యం పెంచవద్దని నిర్వాసితుల ప్లేకార్డుల ప్రదర్శన

ప్రజాభిప్రాయ సేకరణ సక్సెస్..

- కలెక్టర్ అనితా రామచంద్రన్

యాదాద్రి, ఆంధ్రజ్యోతి: కాళేశ్వరం ప్రాజెక్టుపై జిల్లాలోని ప్రభావిత ప్రాంతంలో నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ విజయవంతమైనట్టు కలెక్టర్ అనితా రామచంద్రన్ తెలిపారు. 93మంది అభిప్రాయాలను, సూచనలు, సలహాలు అందజేశారన్నారు. వీటిని క్రోడీకరించి కేంద్ర ప్రభుత్వ పర్యావరణం, అటవీవాతావరణ మంత్రిత్వ శాఖకు నివేదిస్తామన్నారు.

ఈ ప్రజాభిప్రాయ సేకరణ కేవలం పర్యావరణంపై మాత్ర మేనని, భూసేకరణ, నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసానికి కాదన్నారు. వీటికోసం రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు ముంపు గ్రామాలకు వెళ్లి నిర్వాసితులతో చర్చించి నిబంధనల ప్రకారం పరిహారం ఇవ్వడానికి తీసుకుంటారన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో నిర్వాసితులకు న్యాయం చేయాలని, ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయాలని పలువరు సూచించారు. ప్రాజెక్టుతో ఈప్రాంతంలో జల వనరులు పెరుగుతాయి. ఈ అభిప్రాయ సేకరణలో ప్రాజెక్టు ఈఈ హరిరాం, కాలుష్య నియంత్రణ మండలి అధికారి జవహర్, జేసీ రవినాయక్, ఆర్డీవో భూపాల్‌రెడ్డి, ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కర్నె ప్రభాకర్, ఎలిమినేటి కృష్ణారెడ్డి పలు మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తాతలు.. తండ్రులు సాగుచేసి భూములు ప్రాజెక్టులో మునిగిపోతున్నాయి..



గ్రామంలో ఆడబిడ్డల పెళ్లి చేయాలన్నా భూములు ఎవరూ కొనడం లేదు. ఈ ఊరికి పిల్లను ఇవ్వడం లేదు... భూమికి..భూమి ఇవ్వాలి.. ఊరుకు సమీపంలోనే పునరావాస గ్రామం ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు కల్పించాలి. ఆ తర్వాతే పనులు మొదలు పెట్టాలి.

- వల్లబోజు నర్సింహాచారి, నిర్వాసితుడు, బీఎన్ తిమ్మాపూర్

నిర్వాసితులు లేకుండా ప్రజాభిప్రాయ సేకరణా?



రిజర్వాయర్ల నిర్మాణంతో నష్టపోతున్న రైతులు లేకుండా రాజకీయ పార్టీలు, అధికారులతో ప్రజాభిప్రాయ సేకరణకు అర్థంం లేదు. పట్టణానికి దూరంగా అభిప్రాయ సేకరణ చేయడం సరికాదు. దీనిని వాయిదా వేసి కలెక్టరేట్ ఆవరణలో నిర్వాసితులతోనే సమావేశం ఏర్పాటు చేయాలి.

- నర్ల నర్సింగరావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదరి

60 ఏళ్ల కల సాకారం...



ఆలేరు, భువనగిరి ప్రాంత ప్రజల 60 ఏళ్ల కలలు బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్లతో సాకారమతున్నాయి. నిర్వాసితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం, ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు ముందుంటారు. రాజకీయ పార్టీలు నిర్వాసితులను అధైర్య పర్చవద్దు. ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయాడానికి సహకరించాలి. నిర్వాసితుల్లో భరోసా నింపాలి.

- గొంగిడి మహేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర రైతు నాయకుడు

రిజర్వాయర్లతో పర్యావరణం మెరుగుపడుతుంది..



రాష్ట్రంలోనే అతి తక్కువ వర్షపాతంతో ఏడారిగా మారుతున్న యాదాద్రి భువనగిరి జిల్లాలో బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్ల నిర్మాణంతో పర్యావరణ పరంగా ఎంతో మేలు జరుగుతుంది. రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు వస్తుంటాయి.. పోతుంటాయి. రైతులకు, ఈ ప్రాంత భా వి తరాలకు మేలు జరిగే ప్రాజెక్టుకు అందరూ సహకరించాలి. ముంపు ప్రభావిత గ్రామాల ప్రజలకు నూరు శాతం న్యాయం చేస్తాం..

- డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, ఎంపీ, భువనగిరి

అడ్డంకులు సృష్టించవద్దు...



జిల్లాకు నీళ్లొస్తే ప్రజలకు సంతోషమే. నిర్వాసితులను సంతృప్తిపర్చే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మేము నిర్వాసితులకు అండగా ఉంటా. ప్రాజెక్టులు ఆకాశంలో కట్టలేం. అందుకే కొంత మంది తమ భూములను, ఇళ్లను త్యాగం చేయాల్సి ఉంది. రాజకీయ పార్టీలు అండగా ఉండాలి..తప్ప అడ్డంకులు సృష్టించవద్దు.

- కర్నె ప్రభాకర్, ఎమ్మెల్సీ

నిర్వాసితులకు అండగా ఉంటాం..



కరువు ప్రాంతాల్లో ప్రాజెక్టుల నిర్మాణంతో పర్యావరణానికి మేలు జరుగుతుంది. ఈ ప్రాంతమంతా సస్యశ్యామలవుతుంది. కాలుష్యంతో కూడిన మూసీకి గోదావరి జలాలు అనుసంధానం చేయడం ద్వారా జిల్లాకు మరింత మేలు జరుగుతుంది. అయితే నిర్వాసితులకు న్యాయమైన నష్టపరిహారం, పునరావాసం కోసం అండగా ఉంటాం.

- ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ

ఫ్లోరిన్ సమస్య పరిష్కారం...



ఇక్కడికి గోదావరి నదీ జలాలను తీసుకువస్తే కరువుతో పాటు ఫ్లోరిన్ సమస్య పరిష్కారమవుతుంది. కాళేశ్వరం ప్రాజెక్టు మెట్టప్రాంతంలోని యాదాద్రి జిల్లాకు వరప్రదాయని. పర్యావరణంపై ఎటువంటి ప్రభావం చూపే పరిస్థితి లేదు.

- మేరెడ్డి శ్యాంప్రసాద్‌రెడ్డి

పరిహారంపై స్పష్టత ఇవ్వాలి...



ఈ ప్రాంతంలో ప్రాజెక్టుల కోసం పోరాడాం. అయితే నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం న్యాయం చేయాలి. భూమికి, భూమికి, మెరుగైన పునరావాస సదుపాయాలు కల్పించాలి. రిజిస్ట్రేషన్ విలువలకు, బహిరంగ మార్కెట్ ధరలకు చాలా వ్యత్యాసం ఉన్నందున బహిరంగ మార్కెట్ ప్రకారం పరిహారం చెల్లించాలి.

- గోద శ్రీరాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి

ముంపు గ్రామాల్లో సభలు నిర్వహించాలి...



నిజమైన నిర్వాసితులకు అందుబాటులో లేకుండా దూరంగా ప్రజాభిప్రాయ సేకరణ పెట్టడం సరికాదు. నిర్వాసితులకు మనోధైర్యం కలుగడానికి ముంపు గ్రామాల్లోనే సభలు, సమావేశాలు ఏర్పాటు చేయాలి. దీనిపై కలెక్టర్ స్పష్టమైన హామీ ఇవ్వాలి. నిర్వాసితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయడాలి. నిర్వాసితుల సాధక బాధకాలకు ప్రభుత్వం పట్టించుకోవాలి.

- ఎలిమినేటి సందీప్ రెడ్డి, టీడీపీ జిల్లా కన్వీనర్

పునరావాస చర్యలు చేపట్టాకే భూ సేకరణ చేయాలి



రిజర్వాయర్ నిర్మాణంతో ఊరు భూములు అన్ని పోతున్నాయి. కాబట్టి ప్రభుత్వం భూ నిర్వాసితులకు పునరావాస చర్యలు చేపట్టాకే భూ సేకరణ పనులు చేపట్టాలి. అందుకే రాయగిరి సమావేశానికి గ్రామం నుంచి ఎవరూ వెళ్లలేదు.

- చంద్రయ్య, పీఏసీఎస్ వైస్‌చైర్మన్

సిగరెట్లు ఏమయ్యాయ్?

దుండగుల కోసం రాచకొండ పోలీసుల ముమ్మర వేట


చౌటుప్పల్‌లో దోపిడీ దొంగలు దారిమళ్లించిన కంటైనర్ (ఫైల్ ఫొటో)

చౌటుప్పల్ రూరల్: అపహరణకు గురైన సిగరెట్లను దుండగులు అమ్మివేసినట్లు తెలుస్తోంది. యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపురం వద్ద రూ. 4కోట్లకు పైగా విలువ గల సిగరెట్ ప్యాకెట్ల లోడ్‌ను దుండగులు అపహరించిన విషయం విధితమే. సిగరెట్ ప్యాకెట్ సంచులను వేరుచేసి చేతులు మార్చినట్లు తెలుస్తోంది. దోపిడీకి ముందుగానే సరుకును కొనుగోలు చేసేలా కొందరు డీలర్లతో దుండగులు ఒప్పందం కుదుర్చుకున్నట్లు అనుమానిస్తున్నారు. దోచుకున్న తర్వాత సిగరెట్ ప్యాకెట్లను డీలర్లకు అప్పగించి ఉంటారని తెలుస్తోంది. ముఠాలో ఉన్న సభ్యులు వాటాల కింద వేసుకొని సిగరెట్లు పట్టుకుపోయి వారి సొంత గ్రామాలు, పట్టణాల్లో తక్కువ ధరకే విక్రయించి ఉంటారని భావిస్తున్నారు.

కాగా దోపిడీ ముఠాను పట్టుకునేందుకు రాచకొండ కమిషనరేట్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. దుండగులను పట్టుకోవడానికి వేటను ముమ్మరం చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ముఠా సభ్యులే దోపిడికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. శనివారం రాత్రి(ఈనెల 19న) హైదరాబాద్‌లోని ముషీరాంబాద్ ఐటీసీ కంపెనీ నుంచి లోడ్ బయలుదేరగా అర్ధరాత్రి అంబర్‌పేట వద్ద రెండు సుమోల్లో 30 మంది గుర్తు తెలియని దుండగలు అడ్డగించి హైజాక్‌చేశారు. చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గుట్టలో లారీని నిలిపివేసి సరుకును మరో కంటైనర్‌లారీలోకి ఎక్కించిన సంగతి తెలిసిందే. ఖైతాపురం వద్ద ఉన్న సీసీ పుటేజ్‌ల ప్రకారం కంటైనర్ లారీ అర్ధరాత్రి 1:35నిమిషాలకు నిలిచి ఉంది. అంతకు గంట ముందు మరో ప్రాంతంలో నిలిచి ఉన్నట్లు జీపీఎస్ సిస్టం ద్వారా తెలుస్తోంది. చౌటుప్పల్, హయత్‌నగర్, క్రైం బ్రాంచీ హైదరాబాద్ పోలీసులు ధర్యాప్తును ముమ్మరం చేస్తున్నారు. ఐటీసీ కంపెనీ సిబ్బందితో పాటు కంటైనర్ డ్రైవర్ అఖిలేష్ యాదవ్‌ను ప్రశ్నిస్తున్నారు మార్గమధ్యలో ఉన్న సీసీ కెమెరాల పుటేజ్‌లను సేకరించారు. సిటీలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమరాలను పరిశీలిస్తున్నారు. ఖైతాపురం వద్ద ఉన్న సీసీ పుటేజ్ దృశ్యాలు స్పష్టంగా కనిపించడం లేదు. ఎల్‌బీనగర్, హయత్ నగర్ ప్రాంతాల్లోనే ముఠా తిష్టవేసి ఫోన్ల ద్వారా సమాచారం అందిపుచ్చుకున్నట్లు అనుమానిస్తున్నారు. అనుమానిత ప్రాంతాల్లోని సెల్‌ఫోన్ కాల్ డేటాను జల్లెడపడుతు న్నారు. ఇదే తరహాల్లో దోపిడీ చేసిన చరిత్ర ఉన్న ముఠాల గురించి ఆరా తీస్తున్నారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, ప్రాంతాల్లో ఇలాంటి ముఠాలు ఉంటాయని పోలీసులు భావిస్తున్నారు. ఆయా రాష్ట్రాలకు ప్రత్యేక పోలీస్ బృందాలు బయలుదేరాయి. డ్రైవర్ అఖిలేష్‌ను ప్రత్యేకంగా విచారించి దుండగులు మాట్లాడిన యాస, భాష గురించి తెలుసుకుంటున్నారు. పాత నేరస్థులను ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా దుండ గులను త్వరలోనే పట్టుకొని తీరుతా మని పోలీసులు చెబుతున్నారు. రాచకొండ పోలీసులు కేసును సవాల్‌గా తీసుకొని దర్యాప్తును ముమ్మరం చేశారు.

బెల్లం, పటిక సీజ్; కేసు నమోదు


స్వాధీనం చేసుకున్న బెల్లం, పటికతో ఎక్సైజ్ అధికారులు

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని శాంతినగర్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 15 క్వింటాళ్ల తెల్లబెల్లం, 20 కిలోల పటికను ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. హైదరాబాద్, గురజాలనుంచి అక్రమంగా తీసుకొచ్చిన పటిక, బెల్లాన్ని ఓ ఇంట్లో నిల్వ చేసి గుట్టు చప్పుడుగా విక్రయాలు సాగిసున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సోమవారం రాత్రి కజ్జ శ్రీనివాస్ ఇంటిపై దాడి చేసి పటిక, బెల్లాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ మురళీధర్ మంగళవారం తెలిపారు. గతంలో సారా విక్రయాలు జరిపిన ఐలాపురానికి చెందిన బాలునాయక్, వెంకటాద్రిపాలెంకు చెందిన మొరావత్ వలి, సుగుణమ్మలను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు పంపినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నింధితుడు శ్రీనివాస్ పరారిలో ఉన్నట్లు తెలిపారు. పట్టణంలో బెల్లం, పటిక విక్రయాలు జరిపే వారి వివరాలను ప్రజలు ఎక్సైజ్ పోలీసులకు అందించి సహకరించాలని ఆయన కోరారు.

అన్నదమ్ముల హత్య

- కురంపల్లిలో దారుణం
- భూతగాదాలే కారణమన్న పోలీసులు
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ సుధాకర్, సీఐ


హత్యకు గురైన ఆంజనేయులు, అన్నమయ్య (ఫైల్ ఫొటోలు)

కనగల్: మండలంలోని కురంపల్లి గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. భూ తగాదాల కారణంగా ఒకే ఇంటికి చెందిన ఇరువురి అన్నదమ్ములను ప్రత్యర్థులు వేట కొడవళ్ళ, గొడ్డలతో నరికి చంపారు సోమవారం ఉదయం 6 గంటల సమయంలో జరిగిన హత్యలతో గ్రామం ఒక్కసారిగా ఉలికి పడింది. ఇందుకు సంబంధించి కనగల్ పోలీసులు, స్థానికులు, మృతుల బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన దోటి పాండారయ్య, దోటి వెంకటేశం కుటుంబాలతో దాసరి యాదయ్యకు కొంత కాలంగా భూ వివాదం కొనసాగుతుంది. దోటి పాండారయ్య కుమారుడు మిర్యాలగూడకు చెందిన ఓ యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. అనంతరం 2012లో వారు విడిపోయారు. విడిపోతున్న సమయంలో భర్త అక్కలయ్యకు చెందిన రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమిని భార్యకు ఇచ్చేలా పెద్దల సమక్షంలో ఒప్పందం కుదిరింది. విడాకుల ద్వారా పొందిన భూమిని ఆమె గ్రామానికి చెందిన పాండారి కుటుంబానికి సమీప బంధువైన దాసరి యదయ్యకు విక్రయించింది. ఇది ఆ రెండు కుటుంబాల మధ్య వైరానికి కారణమైంది. ఇక అప్పటి నుంచి గత నాలుగైదు ఏళ్లుగా ఇరు కుటుంబాల మధ్య పలుమార్లు గొడవలు జరిగాయి. పోలీసులను, కోర్టులను ఆశ్రయించారు. గత జూన్ నెలలో సదరు భూమికి సంబంధించి కోర్టు తనకు అనుకూలంగా డిక్రీలు ఇచ్చిందని పాండారి కుమారుడు అక్కలయ్య వెళ్లగా దాసరి యాదయ్య, ఆయన కుమారులు అతనిపై కర్రలతో దాడి చేసి గాయపరిచారు. కాగా పోలీసుస్టేషన్‌లో వారిపై అక్కలయ్య ఫిర్యాదు చేయటం జరిగింది. అనంతరం వారు బెయిల్ పై విడుదలయ్యారు. ఇదిలా వుంటే పాండారయ్య తమ్ముడు దోటి వెంకటేశం కుటుంబానికి సైతం యాదయ్య కుటుంబంతో వైరం సాగుతుంది. వెంకటేశం యదయ్య పొలంపై భాగాన గల అమురోజు రవి భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. వరి పొలంలో మెది నీరు కింది భాగంలో ఉన్న యాదయ్య భూమి నుంచి వెల్లాలి. అయితే ఆ నీటిని రాకుండా యాదయ్య అడ్డు కట్ట వేయటం రెండు మూడు రోజులుగా వాతావరణం మళ్లి వేడెక్కింది. రోజువారిగా యాదయ్య కుమారులు ఉదయం 6 గంటల సమయంలో పొలం వద్దకు వెళ్లారు. అక్కడే కాపుకాసుకుని ఉన్న పాండారి, అతని కుమారులు అక్కలయ్య, మల్లేష్, దోటి వెంకటేశం ఆయన కుమారులైన సైదులు, భరత్, కిరణ్‌లు ఏడుగురు వారి కోసం గొడ్డలు, కత్తులతో కాపు కాసారు. పొలం వద్దకు వచ్చిన దాసరి యాదయ్య కుమారులైన ఆంజనేయులు(23), అన్నమయ్యపై (19) దాడి చేసి దారుణంగా నరికి చంపారు. పక్క పొలంలో ఉన్న దోటి యాదయ్య నిలువరించబోగా అతనిపై వారు దాడి చేసేందుకు ప్రయత్నించారు. కానీ అతను అక్కడి నుంచి తప్పించుకుని పరిగెత్తి ప్రాణాలను దక్కించుకున్నాడు. గ్రామానికి చేరుకుని జరిగిన విషయం గ్రామస్థులకు వివరించాడు. అనంతరం పోలీసులకు సమాచారం అందించటంతో వారు అక్కడి చేరుకుని హత్య జరిగిన తీరును ప్రత్యక్ష సాక్షిని అడిగి తెలుసుకున్నారు. ఒకే ఇంటిలో ఇద్దరు యువకులు హత్యకు గురి కావటంతో వారి తల్లిదండ్రుల రోదనలు ఆకాశానంటాయి. స్థానికులు మృత దేహాలను చూసేందుకు పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కాగా మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వివిద పార్టీల నాయకులు మృత దేహాలను సందర్శించారు. మృతుని తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని సీఐ రమేష్‌కుమార్ తెలిపారు. గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ సుధాకర్ పర్యవేక్షణలో నల్లగొండ సీఐ వెంకటేశ్వర్లు, కనగల్ ఎస్ఐ నర్సింహులు, చండూర్ ఎస్ఐ భాస్కర్‌రెడ్డి 50 మంది పోలీసులతో గ్రామంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసారు. దాసరి యాదయ్యది స్వస్థలం చండూర్ మండలం నెర్మట కాగా బతుకు దెరువు కోసం సుమారు 20 ఏళ్ల క్రితం కురంపల్లికి వచ్చి ఇక్కడే స్థిరపడ్డాడు.



సంఘటన స్థలంలో గుమికూడిన జనాలు, రోదిస్తున్న తండ్రి యాదయ్య

మునిసిపల్ కమిషనర్‌కు 10 రోజుల జైలు

మిర్యాలగూడ : మిర్యాలగూడ పురపాలక సంఘంలో పాలకవర్గానికి తొత్తులుగా మారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న మునిసిపల్ కమిషనర్‌కు హైకోర్టు షాక్ ఇచ్చింది. పట్టణంలోని మోర్ కాంప్లెక్స్ వివాదం హైకోర్టులో కొనసాగుతుంది. అయినప్పటికీ మునిసిపల్ అధికారులు పన్ను వసూలు విషయంలో అత్యుత్సాహం ప్రదర్శించారు. దీంతో కమర్శియల్ కాంప్లెక్స్ యజమాని మరో పర్యాయం కోర్టును ఆశ్రయించి మునిసిపల్ అధికారుల తీరుపై హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు కోర్టు సూచించిన దానికంటే అధికంగా పన్ను వసూలు చేసిన విషయంలో కోర్టు దిక్కరణగా భావించి హైకోర్టు మునిసిపల్ కమిషనర్‌కు మంగళవారం నోటీస్ జారీ చేసింది. కోర్టు దిక్కరణ కింద మునిసిపల్ కమిషనర్ సి.సత్యాబాబుకు పదిరోజుల జైలు శిక్షతో పాటు రూ. 2వేల జరిమానాను విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ విషయమై మునిసిపల్ కమిషనర్‌ను విలేకరులు ప్రశ్నించగా హైకో ర్టు తీర్పుపై అప్పీలుకు వెళ్తామని తెలిపారు.

మిర్యాలగూడ లీగల్: చెల్లని చెక్కు ఇచ్చి కావాలని మోసం చేసిన వ్యక్తికి న్యాయస్థానం జైలు శిక్ష, నష్ట పరిహారం విధించింది. పట్టణానికి చెందిన జిన్నెరెడ్డి సంతోష్‌రెడ్డిపై చెక్ బౌన్స్ నేరం కింద ఏడాది జైలు, రూ. 64 వేల నష్ట పరిహారం బాధితునికి చెల్లించాల్సిందిగా స్పెషల్ మెజిస్ట్రేట్ లక్ష్మినారాయణ మంగళవారం తీర్పు చెప్పారు. 2014 అక్టోబర్ 10న పట్టణంలోని సీతారాంపురానికి చెందిన మునుగోటి నరేష్ వద్ద సంతోష్‌రెడ్డి రూ.50వేల అప్పుగా తీసుకున్నాడు. అప్పు చెల్లించే నిమిత్తం 2015 డిసెంబర్ 15న రూ. 64వేలకు గానూ ఎస్‌బీఐ బ్యాంకులో చెల్లే విధంగా చెక్కును నరేష్‌కు అందజేశాడు. ఇట్టి చెక్కును నరేష్ సంఘమిత్ర బ్యాంకులోని తన ఖాతాలో జమచేయగా బ్యాంకు వారు చెక్కు జారీ చేసిన వారి ఖాతాలో డబ్బులు లేవని తిరిగి చెక్కును నరేష్‌కు అందజేశారు. దీంతో బాధితుడు న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. కోర్టు వారు ఇరువర్గాల వాధన అనంతరం సదరు సంతోష్‌రెడ్డి మోసం చేయాలనే ఉద్ధేశ్యం తోనే చెల్లని చెక్కును జారీ చేశాడని నిర్ధారిస్తూ జైలుశిక్ష, నష్టపరిహారం చెల్లించాల్సిందిగా తీర్పు చెప్పింది.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

మునుగోడు రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తోందని, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని మండలంలోని దుబ్బ కాలువ హెచ్‌ఎం సయ్యద్ యూసుఫ్ ఫాష పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దుబ్బకాలువ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ ఎండి ఖాదీర్, వార్డు సభ్యురాలు దండు ఆశమ్మ, దండు మార య్య, కల్యాణి, అనిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు హామీలు నిలబెట్టుకోవాలి



316వ రోజు దీక్ష చేపడుతున్న సాధన కమిటీ సభ్యులు

చండూరు: గట్టుప్పల మండల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం అన్నారు. ఆయన మంగళవారం 316వ రోజు చేపట్టిన నిరసన కార్యక్రమంలో మాట్లాడారు. ఉద్యమం తీవ్రంగా ఉన్నప్పుడు గట్టుప్పలను మండలంగా ప్రకటించి గ్రామానికి వస్తామన్న నేతలు ఆ మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు మండల సాధన కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పంటలో లోపాలుంటే ఏవోలను సంప్రదించాలి



పత్తి చేనును పరిశీలిస్తున్న ఏవో

చండూరు: పంటలో ఎటువంటి లోపాలను గుర్తించినా రైతులు వెంటనే వ్యవసాయాధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయాధికారి మల్లేశం సూచించారు. వేరుకుళ్లు సోకిన మొక్కలను తగల బెట్టాలని తెలిపారు. మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనను చేపట్టి రైతులకు పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన బంగారుగడ్డలోని బోయపల్లి అంజయ్య పత్తి చేనును పరిశీలించారు. ఈ చేనులో వేరుకుళ్ళు తెగులు, పచ్చ దోమ ఉన్నట్లు గుర్తించారు. ఈ చేనుకు లైపాక్స్‌ను స్ప్రే చేయాలని, పచ్చ దోమకు గ్రా.2ల ఎపిసోట్ ద్రావకాన్ని లీటరు నీటిలో కలిపి స్ప్రే చేయాలని సూచించారు. ఆయన వెంట పలువురు ఏఈవోలు, రైతులు ఉన్నారు.

బీజేపీ వాణిజ్య సెల్ జిల్లా కో కన్వీనర్‌గా వెంకన్న



నియామకపు పత్రం అందజేస్తున్న జిల్లా అద్యక్షుడు

చండూరు: మండల కేంద్రానికి చెందిన సముద్రాల వెంకన్నను బీజేపీ వాణిజ్యసెల్ జిల్లా కో కన్వీనర్‌గా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి నియమించారు. ఇట్టి నియామకపు పత్రాలను మంగళవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సముద్రాల వెంకన్న మాట్లాడుతు పార్టీ అబివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంగిడి మనోహర్‌రెడి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోమటి వీరేశం, పార్టీ అసెంబ్లీ కన్వీనర్ మంచుకొండ రామూర్తి, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి సోమ నర్సింహ, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు రావిరాల శ్రీను, అన్నెపర్తి యాదగిరిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈయన నియామకం పట్ల మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ రషీద్, భూతరాజు శ్రీహరి, పిన్నింటి నరేందర్‌రెడ్డి, కోమటి ఓంకారం, కర్నాటి శ్రీను, దూస గణేష్, యేశాల రాము, రాపోలు జగదీష్, సామ రఘుమారెడ్డి, ఇడికోజు నాగరాజు, అన్నపురెడ్డి, మహేష్, కల్లెట్ల రమేష్, రవీందర్ హర్షం వ్యక్తం చేశారు.

అక్రమ కట్టడాలను కూల్చి వేయాలి

● డీపీవోకు ఫిర్యాదు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

మునుగోడు: మండల కేంద్రంలోని ప్రధాన మురికి కాల్వ వద్ద ఉన్న అంతర్గత రహదారిని కబ్జా చేసి నిర్మించిన అక్రమ కట్టడాలను వెంటనే కూల్చి వేసేలా సత్వర చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ జిల్లా అధికారి గోపాల్‌రావుకు ఫిర్యాదు చేశారు. అనంతరం మారు మాట్లాడుతూ అక్రమ కట్టాడాలను కూల్చాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో పలు మార్లు ఆందోళనలు చేప ట్టామన్నారు. స్పందించిన స్థానిక అధికారులు ఇచ్చిన హామీని అమలు చేయడం లేదనివారు పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను కూల్చి వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అక్రమ కట్టడాలతో ఎగువన ఉన్న ఎస్సీ కాలనీ నుంచి నీరు దిగువకు వెళ్లడం లేదన్నారు. కాలనీలో నీరు నిలిచి దుర్వాసన వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దోమలు వ్యాప్తి చెంది కాలనీ వాసులు వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. ఈ విషయంపై అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలని కోరారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు పందుల పర్వతాలు, దుబ్బ జెల్లయ్య, పందుల సంపత్ కుమార్, పందుల అశోక్, పందుల మల్లేష్, ఎంపీటీసీ భాస్కర్, పందుల వెంకట్, పందుల సుధాకర్, పోలే వెంకటేష్, పందుల పాండరీ తదితరులు ఉన్నారు.



డీపీవోకు ఫిర్యాదు అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హే కృష్ణా!

వృథాగా పోతున్న కృష్ణా జలాలు

● ఇబ్బందుల్లో ప్రజలు ● పట్టించుకోని అధికారులు



వృథాగా పోతున్న కృష్ణానీరు

మర్రిగూడ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని మధురనగర్ కాలనీలో నల్లా ద్వారా కృష్ణా నీరు వృథాగా పోతుంది. అధికారులు పైప్ లైన్‌లను మరమ్మతు చేయించకపోవడంతో కృష్ణా నీరు వృథాగా పోవడంతో ఆ కాలనీ వాసులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. కులాయి పక్కనే వాటర్ ట్యాంక్ ఉన్నా దానిలోని నీరు సరఫరా చేయకుండ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. అధికారులు స్పందించి పైప్‌లైన్‌లకు మరమ్మతులు చేపట్టి ట్యాంక్‌లకు నీరు సరఫరా అయ్యేలా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పాఠశాల క్రీడా పోటీలు నేటి నుంచి

నాంపల్లి: జిల్లా పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 23, 24 తేదీలలో పాఠశాల క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో గురువారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో 14, 17 సంవత్సరాల విభాగాల్లో బాల, బాలికలకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వివరాలకు నాంపల్లి జెడ్పీ హెచ్‌ఎస్ పీడీ వెంకట్‌రెడ్డి, ఫోన్ నెంబర్ 9704355741 సంప్రదించాల్సిందిగా కోరారు.

చండూరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయి క్రీడాకారుల ఎంపిక ఈ నెల 24 న నిర్వహించనున్నట్లు ఎంఈవో ఎర్రగిన్నెల రవీందర్ తెలిపారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాలు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. 14 సంవత్సరాలలోపు, 17 సంవత్సరాలలోపు బాలబాలికలకు విడి విడిగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్‌ల యందు పోటీలను నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. పోటీలకు హాజరయ్యే విద్యార్థులు పాఠశాల నుంచి ధృవీకరణ పత్రాన్ని తీసుకురావలసిందిగా ఆయన సూచించారు. ఇతర సమాచారం కోసం 9441463290 నంబర్‌లో సంప్రదించాల్సింది గా ఆయన సూచించారు.

రైతులకు నష్టపరిహారం ప్రకటించాలి

మర్రిగూడ: డబుల్ రోడ్డు నిర్మాణ పనుల్లో రోడ్డు వెంట ఉన్న భూములు కోల్పోతున్న బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలంటు రాంరెడ్డిపల్లి గ్రామ రైతులు మంగళవారం జాయింట్ కలెక్టర్ నారాయణరెడ్డికి కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా రైతుల పట్టా భూములలో తవ్వకాలు చేస్తున్నందున భూములు కోల్పోతున్నామని దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు ఆర్‌అండ్‌బీ అధికారుల ద్వారా నష్టపరిహారం అందే విధంగా చూడాలని బాధిత రైతులు బండి హనుమంతు, జిల్లా టెలికమ్యూనికేషన్ మెంబర్ లఫంగి నర్సింహా, యాదయ్య, రామచంద్రం, మల్లయ్య, నర్సింహ, పూల చంద్రయ్య తదితరులు కోరారు



జేసీకి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ఎంఆర్ టీకా లక్ష్యాన్ని అధిగమించాలి



రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా అధికారి

మునుగోడు: ప్రభుత్వం ఉన్నతాశయంతో 9 నెలల నుంచి 15సంవత్సరాల లోపు పిల్లలకు తట్టు, పొంగు వ్యాధులు రాకుండా, శాశ్వత నివారణ కోసం వేస్తున్న టీకా లక్ష్యాన్ని త్వరితగతిన అధిగమించేలా వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది కృషి చేయాలని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి ఏబీ నరేంద్ర సూచించారు. మీజిల్స్, రూబెల్లా టీకాలను బాలబాలికు తల్లిదండ్రులు తప్పక వేయించాలని అన్నారు. మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆ టీకా నిర్వహణ రికార్డు, ఆస్పత్రి గదులతో పాటు వివిధ రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రిలో ఉన్న రోగులకు అందు తున్న సేవలను గురించి పలువురిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యంతో పాటు వైద్యులు, సిబ్బంది తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నర్సింహులు ఆయన వెంట ఉన్నారు.

విద్యుత్ కోతను నివారించాలి

నాంపల్లి: మండలంలో అప్రకటితంగా విధిస్తున్న విద్యుత్ కోతలను నివారించాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కర్నాటి శ్రీహరి డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిరోజు ఉదయం 8 నుంచి సాయంత్రం 3 గంటల వరకు విధిస్తున్న అప్రకటిత విద్యుత్ కోతలతో చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విద్యుత్ కోతలు ఇలాగే కొనసాగితే సబ్‌స్టేషన్ల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో బీజేపీ నాయకులు దాచేపల్లి నర్సింహ్మా, కొమ్ము ముత్యాలు, దొమ్మాట లింగస్వామి, బొడ్డుపల్లి గోవర్ధన్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ క్రైం : 9542011744
నల్లగొండ టౌన్ : 9441848394
నల్లగొండ అర్బన్ : 9948264839
నల్లగొండ రూరల్ : 9948131477
నల్లగొండ కల్చరల్ : 9989561808
స్టాఫ్ ఫొటోగ్రాఫర్ : 9885651126
రామగిరి : 9848981518

పోలీసుల అదుపులో చిట్‌ఫండ్స్ వ్యాపారి

నల్లగొండ క్రైం: చిట్‌ఫండ్స్ నిర్వహిస్తూ మోసం చేసిన ఓ వ్యాపారిని జిల్లా కేంద్రంలో టుటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్‌లో చిట్‌ఫండ్స్ నిర్వహిస్తున్న ఓ ప్రముఖ వ్యాపారి గత ఏడాది క్రితం చిట్‌ఫండ్స్‌ను మూసివేసి పరారయ్యాడు. బాధితుల ఫిర్యాదు మేరకు టుటౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అతడి ఆచూకీని గుర్తించి మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

స్వచ్ఛ ఫక్వాడా ద్వారా సేవా కార్యక్రమం

- ఎంజీయూ రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్

నల్లగొండ విద్య: స్వచ్ఛ పక్వాడా కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంజీయూ రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్ అన్నారు. ఎంజీయూ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండల పరిధిలోని గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో ప్రమాణం చేయించి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ అల్వాల రవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దోమల రమేష్, పీఓలు నవీన్ కుమార్, జాన్‌పాల్, జయప్రకాష్ నారాయణ, రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, వాలంటీర్లు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హరితహారంలో భాగస్వాములు కావాలి

●దుబ్బాక నరసింహారెడ్డి



మొక్కలు నాటే స్థలాన్ని పరిశీలిస్తున్న దుబ్బాక

నల్లగొండ కల్చరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 24న పానగల్‌లోని ఛాయా సోమేశ్వరాలయ పరిసర ప్రాంతాల్లో ఔషధ గుణాలు కలిగిన పంచ ఫల మొక్కలు నాటే కార్యక్రమానికి అందరూ భాగస్వాములు కావాలని నల్లగొండ నియోజక వర్గ టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దుబ్బాక నరసింహా రెడ్డి అన్నారు. మంగళవారం ఆలయంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటే స్థలాన్ని, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, జోగు రామన్న మొక్కలు నాటే కార్యక్రమానికి హాజరవుతున్నందున అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో దేవాలయానికి రాబోయే రోజుల్లో మరెన్నో వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. రూ.5 లక్షల వ్యయంతో 750 మొక్కలు నాటుతూ వాటి రక్షణకు ఫెన్సింగ్, ప్రత్యేకంగా బోర్‌వెల్ వంటివి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రమేష్, కౌన్సిలర్ తక్కెళ్ల హారిక అశోక్, సభ్యులు హరిబాబు, రవి, సోమశేఖర్‌గౌడ్, వెంకటేశ్వర్లు, నోముల వెంకటేశ్వర్లు, శివప్రసాద్, కాసర్ల శేఖర్‌రెడ్డి, యానాల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన సేవలందించాలి

●కలెక్టర్ గౌరవ్ ఉప్పల్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

నల్లగొండ విద్య : ప్రజలకు మెరుగైన శిక్షణ అందించేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ సూచించారు. అన్నెపర్తిలోని ఎంజీయూ ఆర్ట్స్ బ్లాక్ సమావేశ మందిరంలో ఇ-లెర్నింగ్‌పై అధికారులకు నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. శిక్షణ, లక్ష్య నిర్దేశం, వ్యక్తిగత, సంస్థాగత విలువలు, సమయ నిర్వహణ, ఒత్తిడి నిర్వహణ, నాయకత్వం, టీం బిల్డింగ్, సమస్య పరిష్కారం, నిర్ణయ సామర్థ్యం, పౌర విదేశీయ ప్రవర్తన కోసం కమ్యూనికేషన్, వివాద పరిష్కారం, భావోద్వేగ మేథస్సు, ప్రేరణ, సమాచార హక్కు, కార్యాలయ పద్ధతులు, ప్రక్రియలు, ఆర్థిక అకౌంట్లు, వ్యక్తిగత, సంస్థాగత సమర్థత లాంటి 15 అంశాలపై ఈ శిక్షణ నిర్వహించటం జరిగిందన్నారు. శిక్షణ పొందిన వారి వివరాలు, ఎంత సమయం వెచ్చించారు, ఎంత నేర్చుకున్నారనేది ఎప్పటికప్పుడు పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం బంగారు తెలంగాణ దిశగా నిన్నటి నేపథ్యం, రేపటి సంకల్పం అనే సామాజిక, ఆర్థిక ముఖ చిత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ అంజయ్య, జడ్పీ సీఈఓ హనుమానాయక్, డీఈఓ చంద్రమోహన్, సీపీఓ సురేందర్, మాస్టర్ ట్రైనర్లు తరాల పరమేష్, అంజయ్య, ఈడీపీ మేనేజర్ దుర్గారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జనాభా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించనున్న జానపద జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని జానపద కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. సాయంత్రం 5గంటలకు ఎన్‌జీ కళాశాల నుంచి కళాకారుల ప్రదర్శన ఉంటుందని, సాయంత్రం 6 గంటల నుంచి జానపద కళాకారులతో కళా ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సేవా దృక్పథం కలిగి ఉండాలి

ప్రపంచ ఉపాధ్యాయ సంఘాల ప్రధాన కార్యదర్శి ఎంవీ గోనారెడి



వెంకటరామారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గోనారెడ్డి

నల్లగొండ టౌన్: సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ఉండి సమాజ సేవా నిరతి కలిగి ఉండి సేవ చేయాలని ప్రపంచ ఉపాధ్యాయ సంఘాల ప్రధాన కార్యదర్శి ఎంవీ గోనారెడ్డి అన్నారు. రాజా బహద్దూర్ కొత్వాల్ వెంకటరామారెడ్డి 149వ జయంతి వేడుకలను మంగళవారం రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో స్థానిక చర్లపల్లిలో గల స్నేహ అనాథాశ్రమంలోని చిన్నారుల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా గోనారెడ్డి, రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడు యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి విద్యా సంస్థలను స్థాపించి అక్షరాస్యత అభివృద్ధికి దూర ప్రాంతాల నుంచి వచ్చే పేద రెడ్డి, ఇతర కులాల వారు ఉన్నత విద్యను అభ్యసించటానికి రెడ్డి హాస్టల్‌ను స్థాపించి ఎంతో మంది ఉన్నత విద్యకు కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా అనాథాశ్రమంలో చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దోనాల నాగార్జున్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి మధుసూదన్ రెడ్డి, మైళ్ళ మురళీధర్ రెడ్డి, గంట్ల అనంత రెడ్డి, అలుగుబెల్లి రాంరెడ్డి, డాక్టర్ మేక ఉమారెడ్డి, గాదెవ సైదిరెడ్డి, బొబ్బలి గణేష్ రెడ్డి, అభిలాష్ రెడ్డి, జాల జనార్ధన్ రెడ్డి, నామిరెడ్డి వెంకట్ రెడ్డి, మారెడ్డి వెంకట్ రెడ్డి, స్నేహ అనాథాశ్రమం నిర్వాహకురాలు కేతిరెడ్డి కవితారెడ్డి పాల్గొన్నారు.

రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీలో..

పట్టణంలోని దేవరకొండ రోడ్‌లో గల రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి 149వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెంకటరామారెడ్డి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వల్లపురెడ్డి కోటిరెడ్డి, సెక్రటరీ మందడి మధుసూదన్ రెడ్డి, కోశాధికారి ఏడుదొడ్ల వెంకట్రాం రెడ్డి, కొండకింది చిన వెంకట్ రెడ్డి, గోలి అమరేందర్ రెడ్డి, కూతురు లక్ష్మారెడ్డి, ఊరుకొండ ప్రభాకర్‌రెడ్డి, కట్టా వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి, కృష్ణసుధాకర్ రెడ్డి,, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం : ఈయూ రాష్ట్ర కార్యదర్శి కేఎస్‌రెడ్డి

●సమస్యలు పరిష్కరించాలని ఈయూ ధర్నా

నల్లగొండ అర్బన్ : ప్రజా రవాణా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్టీసీ సంస్థ పట్ల తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని టీయస్ ఆర్టీసీ ఎంప్లాయూస్ రాష్ట్ర కార్యదర్శి కెఎస్.రెడ్డి ఆరోపించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం నల్లగొండ డిపో ముందు ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో సామూహిక నిరహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీని ప్రవేటుపరం చేసేందుకు కుట్రలు పన్నుతుందన్నారు. సంస్థలో ఇప్పటికే కొన్నింటినీ ప్రైవేటు పరం చేశారన్నారు. ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, సమస్యలు ఎక్కడికక్కడే అపరిష్కృతంగా ఉన్నాయని అన్నారు. ఆర్టీసీ డ్రైవర్ల సీనియారిటీ ప్రకారం కొత్త డ్యూటీ చార్టులు వేయాలని, పొజిషన్‌తో సంబంధం లేకుండా నెలకు మూడు రోజులు సెలవులు ఇవ్వాలని, కండక్టర్లకు నాణ్యమైన టిమ్స్ మిషన్లను, గ్యారేజీల్లో టూల్స్, స్పేయర్ పార్ట్స్ అందుబాటులో ఉంచాలని కోరారు. మహిళ కండక్టర్లకు రాత్రి 9 గంటల వరకే విధులు ముగిసేలా, ఎంటీడబ్ల్యూ అనుకూలంగా డ్యూటీలు వేయాలన్నారు. కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు జె.వెంకటేశ్వర్లు, కె.కిశోర్‌కుమార్, సీహెచ్‌ఎస్. రెడ్డి, ఏఎన్.రెడ్డి పాల్గొన్నారు.

సెర్ప్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి : ఇందిరమ్మ

నల్లగొండ టౌన్: మండల సమాఖ్యల్లో పని చేస్తున్న అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ సెర్ప్ మండల అకౌంటెంట్స్ అండ్ కంప్యూటర్ ఆపరేటర్స్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కోశాధికారి కె.ఇందిరమ్మ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికై గత వారం రోజులుగా కలెక్టరేట్ ఎదుట సమ్మె కొనసాగిస్తున్న సెర్ప్ ఉద్యోగులు మంగళవారం కళ్ళకు గంతలు కట్టుకుని తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం సమస్యల పరిష్కారానికై చొరవ చూపి సమగ్ర నివేదిక పంపాలని ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా గ్రామీణాభివృద్ధి శాఖ సీఈఓను ఆదేశించినప్పటికినీ అధికారులు తాత్సారం చేస్తున్నారన్నారు.ఉద్యోగుల కనీస వేతనం రూ.18,500 గా నిర్ణయించి ఉద్యోగ భద్రత కల్పించటమే కాకుండా సెర్ప్ హెచ్‌ఆర్ పాలసీని వర్తింప జేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పి.శ్రీశైలం, ఇ.పద్మ, ఎం.వెంకట్, అనిల్, పద్మ, లలిత, విజయ, శాంతి, దుర్గ పాల్గొన్నారు.

లీడర్ వాయిస్



బీసీ భవన్ ఏర్పాటు చేయాలి

బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దీపేందర్

హైదరాబాద్‌లో బ్రాహ్మణ సదన్, రెడ్డి భవన్ ఏర్పాటు చేసినట్లు బీసీ భవన్ కూడా ఏర్పాటు చేయాలి. జనాభాలో 52 శాతానికి పైగా ఉన్న బీసీలకు బీసీ భవన్ కోసం 10 ఎకరాల స్థలం కేటాయించి రూ.100 కోట్లు కేటాయించాలి. అదే విధంగా గురుకుల పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి. బీసీ ఉద్యోగులకు రిజర్వేషన్లలో ప్రాధాన్యం కల్పించాలి.

• రామగిరి

నీటి సమాచారం

ఉదయం: సావర్కర్ నగర్, శివాజీ నగర్, గాంధీ నగర్, లైన్‌వాడి, తులసి నగర్, గొల్లగూడ, క్రాంతి నగర్, సతీష్ నగర్, కలెక్టర్ ఆఫీస్ ఏరియా, రహమత్ నగర్, ఇంజన్‌బావి, శ్రీరాం నగర్ కాలనీ, ఆయేషా కాలనీ, ఎల్లమ్మ ఆలయ ప్రాంతం.

సాయంత్రం: పోలీస్ హెడ్ క్వార్టర్స్, శివాజీ నగర్, హైదరాబాద్ రోడ్, హౌజింగ్ బోర్డ్ కాలనీ, శ్రీనివాస్ కాలనీ, ప్రియదర్శిని కాలనీ, డీవీకే రోడ్, అసద్ నగర్, లూయీస్ నగర్, జీవీ గూడెం రోడ్, పీటీఆర్ కాలనీ, రామకృష్ణ కాలనీ.

కూరగాయల ధరలు

ఆలుగడ్డ 30, దోసకాయ 40, సొరకాయ 40, బెండకాయ 40, దొండకాయ 30, వంకాయ 40, పొట్లకాయ 40, కాకరకాయ 60, బీరకాయ 60, టమాటా 60, క్యాప్సికం 60, గోకరకాయ 40, పచ్చిమిర్చి 40, క్యారెట్ 40, క్యాబేజీ 50, బీట్‌రూట్ 60, బీన్స్ 60, ఉల్లిగడ్డ 25.

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: ఒక రోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. (08682-244684),
ఆన్‌లైన్ బుకింగ్ నెం: 9848824365

హైదరాబాద్ రోడ్డు: ఒక రోజు ముందు బుక్ చేసిన వారికి, ఫోన్- 08682-247001/ ఆన్‌లైన్ బుకింగ్- 9440156789

హెచ్‌పీ: ఒకరోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు.
08682-248587 ఆన్‌లైన్ 9666023456

ఇండేన్: ఒకరోజు ముందు బుక్‌చేసుకున్న వారికి
(08682-229944), ఆన్‌లైన్ బుకింగ్- 9848824365

సినిమాలు

నటరాజ్- జయ జానకి నాయక
తిరుమల- ఫిదా
వెంకటేశ్వర- లై
పీవీఎన్- నేనే రాజు నేనే మంత్రి

(రామగిరి)

నేడు కెవికెలో సంకల్ప నిద్ధి పథకంపై రైతు సదస్సు

త్రిపురారం: కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఆదాయం రెట్టింపునకు రూపొందించిన సంకల్పసిద్ధి పథకం అమలులో భాగంగా మండలంలోని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో నేడు రైతు సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రోగ్రాం-కోఆర్డినేటర్ బాలాజినాయక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సదస్సులో ప్రముఖ శాస్త్రవేత్తలు పాల్గొని ఆధునిక పంటల సాగు తదితర అంశాలపై అవగహన కల్పిస్తారని పేర్కొన్నారు. సదస్సుకు ఎంపీ గుత్తా సుఖేందరెడ్డి, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ హాజరవుతారన్నారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాలాజినాయక్ కోరారు.

తండాకు దారి వేయండి సార్



పిల్లిగుండ తండా నుంచి చక్కోలం వెళ్లే డొంకదారి

- **అటవిశాఖ అనుమతుల సాకుతో తాత్సారం**
- **15 గ్రామాల ప్రజలకు ఇబ్బందులు**

తిరుమలగిరి(సాగర్): ఎల్లాపురం గ్రామపంచాయతీ పరిధిలోని చక్కోలంతండా నుంచి నెల్లికల్లు గ్రామపంచాయతీకి చెందిన పిల్లిగుండతండా వరకు సుమారు 3 కి.మీ. మేర మట్టి కంకర డొంకే వారికి రహదారి. అటవీ శాఖ అనుమతులు లేవనే కారణంతో రోడ్డును నిర్మించకపోవడంతో డొంకదారి ప్రయాణానికి ఇబ్బందికరంగా తయారైంది. రాత్రి వేళల్లో ఈదారి గుండా ప్రయాణిస్తే చివరి దాకా చేరుకుంటామనే నమ్మకం లేదని సమీప గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ఏర్పాటు అయిన తిరుమలగిరి మండల పరిధిలోకి కృష్ణపట్టికి సంబంధించిన నెల్లికల్లు చింతల పాలెం గ్రామ పంచాయతీలు వాటి పరిధిలోని సుమారు 15తండాలు, గ్రామాలు విలీనమయ్యాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి చేరుకోవాలంటే ప్రస్తుతం డొంకదారిగా ఉన్న పిల్లిగుండతండా ద్వారా ఎల్లాపురం మీదుగా తిరుమలగిరి కేంద్రానికి ప్రయాణించాల్సి ఉంటుంది. మండలం ఏర్పాటు క్రమంలో ఈ దారినే పరిగణలోకి తీసుకొని ఆయా గ్రామాలకు తక్కువ దూరంలో చేరువలో ఉంటుందని అధికారులు ప్రతిపాదించినా రోడ్డు నిర్మాణం పూర్తి చేయడంలో నేటికి నిర్లక్ష్యం వహిస్తున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పిల్లిగుండ తండా మీదుగా మూడు కి.మీ. డొంకదారిని తారు రోడ్డుగా మార్చి కృష్ణ పట్టి పరిధిలోని గ్రామాల నుంచి మండల కేంద్రాన్ని కలుపుతూ ప్రభుత్వం ఆర్‌టీసీ బస్సులు ప్రారంభించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రం నుంచి మిర్యాలగూడ, నల్లగొండ వెళ్లడానికి కూడా ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వారు పేర్కొంటున్నారు.

రోడ్డుపై తారు వేయాలి..



పిల్లిగుండ తండా నుంచి చక్కోలం వరకు మిగిలిపోయిన డొంక రోడ్డుపై తారు వేయాలి. దీనివల్ల ప్రజలు మండల కేంద్రానికి చేరుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. అదే విధంగా ఈరోడ్డు నిర్మాణం చేస్తే మండల కేంద్రానికి కృష్ణపట్టి గ్రామాలకు మధ్య దూరం చాలా వరకు తగ్గుతుంది.

- మేరావత్ మునినాయక్, నాయకునితండా

ఇంటర్వ్యూ



ముమ్మరంగా హరితహారం

వరలక్ష్మి, ఏపీవో

ఆంధ్రజ్యోతి: మండల పరిధిలో హరిత హారం కింద ఎన్ని మొక్కలు నాటారు.?

ఏపీవో: ఉమ్మడి మండల పరిధిలో హరితహారంలో భాగంగా ఉపాధి హామీ కూలీల ద్వారా సుమారు 98,670 గుంతలను తీయించాం. దీంట్లో 52వేల మొక్కలను నాటగా 32వేల మొక్కలకు జీయో ట్యాగింగ్, కూలీలకు చెల్లింపులు పూర్తి అయ్యాయి.

ఆంధ్రజ్యోతి: మండలంలో మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల బిల్లుల చెల్లింపులు పరిస్థితి ఏంటి?

ఏపీవో: ఉమ్మడి మండల పరిధిలో మొత్తం 2,490మరుగుదొడ్లు మంజూరు కాగా ప్రస్తుతం 254మరుగుదొడ్లకు బిల్లులు మంజూరయ్యాయి. మిగిలిన 1812మరుగుదొడ్ల బిల్లులు పురోగతిలో ఉన్నాయి. ఇంకుడు గుంతలకు సంబంధించి 658పూర్తి కాగా వాటికి బిల్లుల కోసం ప్రతిపాదనలు పంపాం.

ఆంధ్రజ్యోతి: ఉపాధి హామీ కూలీలకు సంబంధించి కూలీల చెల్లింపుల పరిస్థితి ఏమిటి?

ఏపీవో: ఉమ్మడి మండల పరిధిలో ఉపాధి హామీలో పని చేసిన కూలీలకు 6 నుంచి 8 నెలలుగా కూలీల చెల్లింపులు కొద్ది మందికే వచ్చాయి. బడ్జెట్ విడుదల కాగానే పెండింగ్ బకాయి బిల్లులు మొత్తం కూలీలకు బ్యాంక్ అకౌంట్ ద్వారా వారికి చేరుతాయి.

● తిరుమలగిరి (సాగర్)

అండర్-14 విభాగంలో క్రీడాకారుల ఎంపిక

తిరుమలగిరి(సాగర్): పాఠశాల క్రీడల్లో భాగంగా అండర్-14 విభాగంలో కబడ్డీ, ఖో..ఖో, వాలీబాల్ ఆటలకు సంబంధించి తిరుమలగిరి జడ్పీఉన్నత పాఠశాలలో క్రీడాకారుల ఎంపిక నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి తరి రాము తెలిపారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎంపికకు హాజరుకావాల్సిన విద్యార్థులు అమ్మాయిలు 2004 జనవరి 1 తర్వాత జన్మించిన వారై, అండర్- 17 విభాగంలో 2001 జనవరి 1 తర్వాత జన్మించినట్లు సంబంధించిన ధృవీకరణ పత్రం ప్రధానోపాధ్యాయుల నుంచి తీసుకొని హాజరుకావాలని పేర్కొన్నారు. కబడ్డీ ఎంపికకు బాలురు అండర్-14 విభాగానికి 51 కేజీలు, బాలికలు 48 కేజీల లోపు, అండర్- 17 విభాగంలో అబ్బాయిలు 57 కేజీలు, అమ్మాయిలు 53 కేజీల లోపు ఉండాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సుహాసినమ్మ, పీఈటీలు సునిత, చైతన్యకుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'గిరిజన వసతి గృహం ఏర్పాటు చేయాలి'

హాలియా: అనుముల మండల కేంద్రంలో గిరిజన వసతి గృహం ఏర్పాటు చేయాలని గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ దినేష్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వసతి గృహం లేక మారుమూల గ్రామాల ఉంచి వచ్చే గిరిజన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి వసతి గృహం ఏర్పాటు చేయాలని కోరారు. 23న జరిగే టీ మాస్ ఆవిర్భావ సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య నాయకులు నాగేంద్రనాయక్, సర్ధార్‌నాయక్, నాఉనాయక్, నాగార్జున, చందునాయక్, దత్తునాయక్ పాల్గొన్నారు.

పింఛను మంజూరు చేయండి సారూ..

ఓ దివ్యాంగ యువకుడి ఆవేదన..



బైరం చిన భిక్షం

త్రిపురారం: ప్రమాదంలో అరి కాలు వరకు పోయింది.. ఎక్కువ సేపు నిలబడ లేని దుస్థితి.. ఏ పని చేయలేని నిస్సహాయ స్థితి.. పేదరికం వెం టాడుతోంది.. పింఛన్ కోసం దరఖా స్తు చేసుకుని మూడేళ్లు అవుతున్నా పట్టించుకున్న నాథుడే లేడు... అంటూ దీనంగా అధికారులును వేడుకుంటున్నాడు. త్రిపురారం మండల కేంద్రానికి చెందిన బైరం జానకిరాములు ప్రమాదవశాత్తు పాదం సగం పోవడంతో 50శాతం అంగవైకల్యం ఉన్నట్లు అధికారులు సర్టిఫికెట్ జారీ చేశారు. 2015లో పింఛన్ కోసం ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేశాడు. అధికారుల నిర్లక్ష్యంతో అతని పేరు మీద కాకుండా అతడి తండ్రి చిన భిక్షం పేరు మీద పేరు వచ్చింది. దీంతో పింఛను ఇప్పటి వరకు రాలేదు.. అప్పటి నుంచి నేటి వరకు ఎన్ని సార్లు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా కనీస స్పందన కరువైంది.

సాగర్‌లో ఎక్సైజ్ చెక్‌పోస్టు ఏర్పాటు: డీటీఎఫ్ సీఐ

నాగార్జునసాగర్: త్వరలో సాగర్ వద్ద ఎక్సైజ్ చెక్ పోస్టును ఏర్పాటు చేస్తామని జిల్లా డీటీఎఫ్ సీఐ రాజ్యలక్ష్మి తెలిపారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో సోమవారం 'పర్యాటక కేంద్రంలో మత్తు మాజా' అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు స్పందించిన సోమవారం, మంగళవారం రాత్రి జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించినట్లు ఆమె ఆంధ్రజ్యోతికి తెలిపారు. సాగర్‌లో కొత్త వంతెన, హిల్‌కాలనీ, ఫైలాన్ కాలనీలల్లో తనిఖీలు చేపట్టామని, ఎవరైన గుడుంబా, గంజాయి విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. తనిఖీల్లో హాలియా ఎక్సైజ్ సిబ్బంది ఎస్సై సైదులు, సిబ్బంది అనిల్‌కుమార్, చలపతి, కర్ణాకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.



కొత్త వంతెన వద్ద తనిఖీలు చేస్తున్న ఎక్సైజ్ శాఖ

మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

నిడమనూరు: మండలంలో ఈ నెల 24న మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పర్యటించనున్నారని, పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగిళ్ల సైదులు, జిల్లా నాయకుడు కేవీ రామారావు తెలిపారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని వేంపాడ్, ఎర్రబెల్లి గ్రామాల్లో విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు నూకల వెంకట్‌రెడ్డి, బొల్లం శ్రీనివాస్ యాదవ్, జాలా పాపయ్యయాదవ్, కేశబోయిన జానయ్య, నర్సింహచారి, జైపాల్‌రెడ్డి, చింతల శంకర్, సత్యపాల్, బత్తుల సుజయ్, బుర్రి పరమేశ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

'టీ మాస్ సభకు యాదవులు అధిక సంఖ్యలో పాల్గొనాలి'

హాలియా: నల్లగొండలో నేడు జరిగే టీమాస్ ఆవిర్భావ సభకు యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీసీ సబ్‌ప్లాన్ జిల్లా కమిటీ సభ్యుడు జువ్వాజి వెంకటేశ్వర్లుయాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం హాలియాలోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనాభా ప్రతిపాదికన కోటా, వాటా జరగాలనే ఉద్దేశంతో ఏర్పడ్డ టీ మాస్‌కు యాదవులు సంపూర్ణ మద్ధతు తెలుపుతుందన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు రావుల శ్రీనివాస్, కిలారి కృష్ణయాదవ్, కూరాకుల పెద్దిరాజు, మర్రి లింగయ్య, పున్నయ్య, రవి, వెంకటయ్య, రమేష్, అనంత్‌కుమార్, కొండల్, నర్సయ్య, మల్లయ్య, శ్రీనివాస్, రామకృష్ణ, కనకయ్య, శివ, నాగేందర్, మధు, సైదయ్య పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికకు గ్రామ సభలు

త్రిపురారం: ఎస్సీ కార్పొరేషన్ 2017-18 వార్షిక ప్రణాళిక లబ్ధిదారుల ఎంపికకు నేటి నుంచి ఈ నెల 29 వరకు మండలంలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యప్రభ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలానికి 43యూనిట్లు కేటాయించినట్లు ఆమె తెలిపారు. రుణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు కుల, ఆదాయం, ఆధార్ ఒరిజినల్ సర్టిఫికెట్లతో గ్రామ సభలకు హాజరుకావాలని కోరారు. తేదీల వారిగా గ్రామ సభల వివరాలు ఈ నెల 23న అంజనపల్లి, నీలాయిగూడెం, బెజ్జికల్, త్రిపురారం, 28న కంపాలపల్లి, జి.అన్నారం, పెద్దదేవులపల్లి, 29న కంపసాగర్, గజలాపురం, అభంగాపురం, దుగ్గేపల్లి, రాగడప, సత్యనారాయణపురం, బొర్రాయిపాలెం, చెన్నాయిపాలెం, పూసలపాడు, కొణతాలపల్లి, మాటూరు, బాబుసాయిపేట గ్రామాల్లో నిర్వహిస్తారన్నారు.

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు జయంత్

నాగార్జునసాగర్: జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు సాగర్ ఫైలాన్ కాలనీకి చెందిన డీఏవీ పాఠశాల విద్యార్థి జయంత్ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో రూరల్ ఒలంపిక్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో డాన్‌భాస్కో ఎడ్యూకేషనల్ అకాడమీలో నిర్వహించిన అండర్-21 విభాగంలో ఎంపికైనట్లు తెలిపారు.

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్ఏజెన్సీ (హాలియా)
ఫోన్ నెంబర్: 08680 278999
ఆగస్టు 5వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు

అచ్చిరెడ్డి: నేనే రాజు నేనే మంత్రి

9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు టీకాలు వేయించాలి

నేరెడుగొమ్ము : 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు విధిగా టీకాలు వేయించాలని డీఎంహెచ్‌వో భానుప్రసాద్‌నాయక్ తల్లిదండ్రులకు సూచించారు. మంగళవారం నేరెడుగొమ్ము మండలంలోని కొత్తపల్లి, నేరెడుగొమ్ము ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులకు మెజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్లు వేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాణాంతక వ్యాధులు, అంటురోగాల నివారణకు ప్రతివిద్యార్థికి టీకాలు వేయించాలని కోరారు. ఆయన వెంట డాక్టర్ ఉపేందర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

ఇంటర్వ్యూ



ఖాతాదారులకు మెరుగైన

సేవలందించడమే లక్ష్యం

ఎస్.చంద్రశేఖర్, ఏపీజీవీబీ మేనేజర్

ఆంధ్రజ్యోతి : ఏపీజీవీబీ ద్వారా ఖాతాదారులకు ఎలాంటి సేవలు అందిస్తున్నారు?

మేనేజర్ : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. బ్యాంకు ద్వారా అన్నిరకాల రుణాలు అందిస్తున్నాం. నెట్, మొబైల్ బ్యాంకింగ్ సదుపాయం కల్పించాం. ఏటీఎం కార్డులను ఖాతాదారులకు ఇచ్చాం.

ఆంధ్రజ్యోతి : ఏపీజీవీబీ ద్వారా ఎన్ని గ్రామాలకు సేవలు అందిస్తున్నారు?

మేనేజర్ : చింతపల్లి ఏపీజీవీబీ ద్వారా వర్కాల, వింజమూరు, కిష్టరాయన్‌పల్లి, గడియగౌరారం, చింతపల్లి గ్రామాలకు సేవలు అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : 2016-17 సంవత్సరంలో ఎన్ని రుణాలు ఇచ్చారు?

మేనేజర్ : ఏపీజీవీబీ ద్వారా 2016-17 సంవత్సరంలో 1785మంది రైతులకు రూ.10కోట్ల 80లక్షలు, 168 సంఘాలకు రూ.6 కోట్ల 30లక్షలు, ఇతర సంఘాలకు రూ.60 లక్షల రుణాలను అందజేశాం.

- చింతపల్లి

లక్షలు వెచ్చించి..లక్షణంగా వదిలేశారు

- ● ప్రారంభానికి నోచుకోని స్త్రీశక్తి భవనం
- ● అద్దె భవనంలో వెలుగు కార్యాలయం
- ● ఇబ్బందులు పడుతున్న సంఘబంధాల సభ్యులు
- ● పట్టించుకోని అధికారులు

చింతపల్లి : మహిళ సంఘాలను బలోపేతం చేయడంతో పాటు సమభావన సంఘాల మహిళలకు వసతులు కల్పించాలనే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో స్త్రీశక్తి భవనాలను మంజూరు చేసింది. 2012-13 సంవత్సరంలో మండల కేంద్రాలలో భవనాల నిర్మాణ నిర్మాణాలకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద రూ.25లక్షల చొప్పున నిధులు మంజూరు చేసింది. అయితే భవన నిర్మాణాలకు సరిపడా నిధులు కేటాయించకపోవడంతో అసంపూర్తిగా భవనాలు నిలిచిపోయాయి. ఏళ్ళ తరబడి భవనాల నిర్మాణాలు పూర్తికాకపోవడంతో సమభావన సంఘాల మహిళలు, దివ్యాంగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చింతపల్లి మండల కేంద్రంలో నిర్మించిన స్త్రీశక్తి భవన్‌కు అదనంగా రూ.7లక్షల నిధులు కేటాయించడంతో తలుపులు, కిటికీలు, విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేసి రెండు నెలల క్రితం స్త్రీశక్తి భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. చింతపల్లి మండల కేంద్రంలో 1045సమభావన, 45 సంఘబంధాలు పనిచేస్తున్నాయి. సంఘాలలో 6500ల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. అద్దె భవనంలో కొనసాగుతున్న వెలుగు కార్యాలయంలో సంఘబంధం సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు స్పందించి చింతపల్లి మండల కేంద్రంలో నిర్మించిన స్త్రీశక్తి భవనాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



ప్రారంభానికి నోచుకోని స్త్రీశక్తి భవనం



అద్దె భవనంలో కొనసాగుతున్న వెలుగు కార్యాలయం

అద్దె భవనంలో ఇబ్బందులు పడుతున్నాం



స్త్రీశక్తి, వెలుగు కార్యాలయం అద్దె భవనంలో ఉండడంతో ఇబ్బందులు పడుతున్నాం. 1045సమభావన 45సంఘబంధాలలో సుమారు 6వేల 500ల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. నెలకు ఒకసారి జరిగే సమావేశానికి వచ్చే మహిళలకు కార్యాలయంలో స్థలం సరిపోవడంలేదు.

- డి.విజయలక్ష్మీ డీఆర్‌డీఏ సెర్ప్ ఏపీఎం

బ్యాంకుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ధర్నా

దేవరకొండ టౌన్ : బ్యాంకుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అఖిల భారత బ్యాంక్ ఉద్యోగులు మంగళవారం దేవరకొండ ఎస్‌బీఐ ఎదుట సమ్మె నిర్వహించారు. యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మెలో బ్యాంక్ ఉద్యోగ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వరంగ బ్యాంకుల బలోపేతానికి కేంద్రప్రభుత్వం కృషిచేయకుండా, ప్రభుత్వ వాటాలను విక్రయిస్తూ ప్రైవేటీకరణ దిశగా వెళ్లడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ ఉద్యోగ సంఘాల నాయకుడు ఎన్ వీటీ, శివప్రసాద్, శ్రీను, మహేందర్, నవీన్, పవన్, సాంబయ్య, బాలస్వామి, నాగేందర్, శాంతనాయక్ పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న బ్యాంక్ ఉద్యోగులు

7వ రోజుకు

తపాల ఉద్యోగుల సమ్మె

దేవరకొండ టౌన్ : సమస్యలు పరిష్కరించాలని తపాల ఉద్యోగులు చేస్తున్న సమ్మె మండల కేంద్రంలో 7వ రోజుకు చేరింది. స్థానిక తపాల కార్యాలయం వద్ద జరిగిన సమ్మె కార్యక్రమంలో యూనియన్ నాయకులు దామోదర్‌రెడ్డి, జంగయ్య, ఎల్.దామోదర్‌రెడ్డి, కార్తీక్, వెంకటనారాయణ, శ్రీనివాస్, జయరాములు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు : డీఎస్పీ



చెక్‌పోస్టును పరిశీలిస్తున్న డీఎస్పీ రవికుమార్

చింతపల్లి : శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని దేవరకొండ డీఎస్పీ రవికుమార్ హెచ్చరించారు. మంగళవారం చింతపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. అనంతరం వీటీనగర్‌లోని రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఈనెల 25 నుంచి నిర్వహించనున్న గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. 15రోజులపాటు ఈ ప్రత్యేక చెక్‌పోస్ట్‌లో వాహనాలను సిబ్బంది తనిఖీలు చేస్తారని తెలిపారు. డీఎస్పీ వెంట నాంపల్లి సీఐ ఎ.బాలగంగిరెడ్డి, చింతపల్లి ఎస్ఐ ఎం.నాగభూషణ్‌రావు తదితరులు ఉన్నారు.

పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి

పెద్దఅడిశర్లపల్లి : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం పీఏపల్లి ఉన్నత పాఠశాలలో పింఛన్ విద్రోహదినం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, పీఏపల్లి మండల అధ్యక్షుడు చాట్ల వెంకటయ్యలు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. సెప్టెంబర్ 1న జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని పింఛన్ విద్రోహదినాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి వై. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జైపాల్, సహాయకార్యదర్శి వెంకటేశ్వర్లు, దేవులయ్య, వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ సీపీఎస్ ప్రభుత్వఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో పోస్టర్‌ను ఆవిష్కరించి ఎంఈవోలకు వినతిపత్రాలు అందజేశారు. జిల్లా కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్‌నాయక్, యూటీఎఫ్ అధ్యక్షుడు దేవకుమార్, శ్రీరాములు, టీజీవీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహానాయక్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కొర్ర లోక్యా పాల్గొన్నారు.



మల్లేపల్లిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

● నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

డిండి : మండల పరిధిలోని 16 గ్రామపంచాయతీలకు చెందిన కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను బుధవారం డిండి తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ సరస్వతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

● 28న సమాచార హక్కు సదస్సు

నేరెడుగొమ్ము : సమాచారహక్కు వికాస సమితి సదస్సు ఈనెల 28న నల్లగొండ టౌన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షుడు ఉప్పల ఓంకార్ అన్నారు. మంగళవారం నేరెడుగొమ్ము మండల కేంద్రంలో సదస్సు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జిల్లా లక్ష్మయ్య, ఎర్ర ఆంజనేయులు, వడ్త్య లాలు, మమత, నేనావత్ మల్లేష్, రమావత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

● డీజే నిర్వాహకుల బైండోవర్

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో డీజే నిర్వాహకులను తొమ్మిది మందిని మంగళవారం బైండోవర్ చేసినట్లు ఎస్ఐ శంకర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 25న వినాయక చవితి సందర్భంగా మండపాల నిర్వాహకులు పోలీస్‌స్టేషన్‌లో అనుమతి పొందాలని, మండపాల ఏర్పాటుకు ఇప్పటికే 30 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మండపాల నిర్వాహకులు పోలీసుల సలహాలు, సూచనలు పాటించాలని కోరారు.

● కిసాన్‌మోర్చా నగర అధ్యక్షుడిగా రవికుమార్

దేవరకొండ టౌన్ : దేవరకొండ బీజేపీ నగర కిసాన్‌మోర్చ అధ్యక్షుడిగా జింకల రవికుమార్‌ను నియామకం చేసినట్లు బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి నేతాళ్ళ వెంకటేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యక్షులుగా సన్నాయిల బల్ల శ్రీను, గుండాల రమేష్, రామాచారి, అజయ్, కోశాధికారిగా రెడ్డి మధు, ప్రధానకార్యదర్శిగా కుంభం శ్రీను, అప్పం యాదగిరి, కార్యదర్శిగా కామోజు కృష్ణ, సిద్ధు, వాలు వాయి, అంజయ్య, ప్రేమ్‌కుమార్, రఘు, గిరి, అంజి, వెంకటేష్, శేఖర్‌లను నియామకం చేసినట్లు ఆయన తెలిపారు.

● వేధించేవారిపై చర్యలు తీసుకోవాలి

దేవరకొండ టౌన్ : గిరిజన మహిళ వసతిగృహ విద్యార్థినులను వేధించే పోకిరిలపై చర్యలు చేపట్టాలని ఏబీవీపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా కన్వీనర్ పుట్టపాక నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో అధికారులను కోరారు. దేవరకొండ పట్టణంలో కొంతమంది పోకిరిలు వసతిగృహాల వద్ద విద్యార్థినులను వేధిస్తున్నారని, వారిని గుర్తించి షీటీం సభ్యులు అరెస్ట్ చేయాలని కోరారు.

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి80, బెండకాయ40, కాకరకాయ 40, దొండకాయ40, క్యాబేజీ 45, దోసకాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ

మనోజ్ - నేనేరాజు నేనే మంత్రి

శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

ఈనెల 17వరకు బుక్ చేసుకున్న హెచ్‌పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంతోపాటు చింతపల్లి మండలంలో బుధవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

ఆంధ్రజ్యోతి
nlgtownoffice @ gmail.com
5 నల్లగొండ
నల్లగొండ ● బుధవారం 23 ఆగస్టు 2017 ***
నల్లగొండ | కనగల్ | తిప్పర్తి | మాడ్గులపల్లి

ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ

కనగల్: మండలంలోని దర్వేశిపురం గ్రామ స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయానికి సోమవారం భక్తుల రద్దీ కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు పోసి నాగపడిగలకు మొక్కు కున్నారు. కొంత మంది భక్తులు బోనాలతోవచ్చి నైవేద్యాలను సమర్పించుకున్నారు.

కనిపించని సూచిక బోర్డులు

- ప్రమాదకరంగా మూలమలుపులు
- పెరుగుతున్న ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు, ఇబ్బందిలో ప్రయాణికులు

మాడ్గులపల్లి: మండలంలో పలు గ్రామాలకు వెళ్ళే రోడ్లకు ఉన్న మూలమలుపుల వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేక పోవడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్డు వెంట పెరిగిన కంపచెట్ల కారణంగా వాహనదారులు ఎదురుగా వచ్చే వాహనాలను కనిపించకపోవడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. నిత్యం అనేక ప్రాంతాల్లో



చిన్నగూడెంకు చెందిన రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని గుర్రప్పగూడెం, బొమ్మకల్, చిన్నాగూడెం, ఆగామోత్కూరు, ఇందుగుల గ్రామాలకు వెళ్లాలంటే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా స్పందించే వారు కరువయ్యారు. పది రోజుల క్రితం ఇందుగుల గ్రామానికి వెళ్లే రోడ్డులో మూలమలుపు వద్ద ఆటో, కారు ఢీ కొన్నాయి. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఓ మహిళకు గాయాలయ్యాయి. ఆయా గ్రామాల్లో రోడ్డు వెంట మూలమలుపు అధికంగా ఉండటంతో ప్రమాదాలు జరిగి అనేక మంది గాయాలపాలవుతున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే భయపడాల్సిన పరిస్థితి. మండలంలో పలు గ్రామాల్లో మూల మలుపు వద్ద నిత్యం జరుగుతున్నాయి. ఇందుగుల సమీపంలో ఉన్న మూలమలుపు అనేక మంది ప్రమాదాలకు గురయ్యారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది. రోడ్లు వెడల్పు లేకపోవడంతో సింగిల్ రోడ్డు ఉండటం నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, అదేవిధంగా మూలమలుపుల వద్ద కంపచెట్లను తొలగించడంతోపాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు వెంట



సోచిక బోర్డు లేని మూలమలుపు

ఉన్న కంపచెట్లను తొలగించి రోడ్డును వెడల్పు చేసే విధంగా కృషి ప్రమాదాలను అరికట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి



మూలమలుపుల వల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదాలకు గురైన వారిలో కొందరు గాయాలపాలు కాగా మరికొందరు మృత్యువాత పడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు వెడల్పు చేయడంతోపాటు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

-నగిరె నర్సింహ, గ్రామస్తుడు మాడ్గులపల్లి

నిజాం నిరంకుశత్వాన్ని ఎండగట్టిన షోయబుల్లాఖాన్

నల్లగొండ టౌన్: దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హైదరాబాద్ సంస్థానంలో బ్రిటిష్ ప్రభుత్వానికి సామవంతుడిగా ఉన్న నిజాం నవాజ్ పాలనలో ఆగడాలను, కాసీం రిజ్వి దురాగతాలను తన కలంతో ఎండగట్టిన ధీరోదాత్తుడు షోయషబుల్లాఖాన్ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో షోషబుల్లాఖాన్ 70వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబా, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ పాషా, ప్రధాన కార్యదర్శి బషీరొద్దిన్, నాయకులు మాజీద్, షరీఫ్, సైఫొద్దిన్, పల్లె ప్రకాశ్, కలీం, గడ్డం మహేశ్, అజ్మీర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



షోయబుల్లాఖా✕ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నూకల నర్సింహారెడ్డి

విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా ధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన యువ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీకి యువ మోర్చా వెన్నుముక లాంటిందన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రతి బూత్ స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు రన్ ఫర్ భారత్-రన్ ఫర్ తెలంగాణను అన్ని నియోజకవర్గ స్థాయిలో నిర్వహించాలని సూచించారు. సెప్టెంబర్ 11న జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పోతెపాక లింగస్వామి, జిల్లా ఇన్‌చార్జి మేశపాల్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి సోమ నర్సింహ, రూపని లింగస్వామి, మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వంశీ, భరత్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, గుండగోని సాయి, దినేష్‌గౌడ్ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

తిప్పర్తి: మండలంలోని ఇండ్లూరు గ్రామంలో పురుగుల మందు తాగి మంగళవారం వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...గుంటూరు జిల్లా గురజాల మండలం దైద గ్రామానికి చెందిన బొమ్ము శ్రీను(35) గత ఆరు సంవత్సరాలుగా ఇండూర్లు గ్రామంలో పది ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పత్తిని సాగు చేస్తున్నాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మానసిక వేదనకు గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

తిప్పర్తి: మండలంలోని గంగన్నపాలెం గ్రామంలో విద్యుత్ షాక్‌తో మంగళవారం ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తవిటి జానయ్య (48) అనే వ్యక్తి స్నానం చేసి దండెంతీగపై బట్టలు ఆరేస్తుండగా ఆ తీగకు విద్యుత్ సరఫరా అయి షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు, భార్య ఉన్నారు.

అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

నల్లగొండ టౌన్: అంటు వ్యాధులు ప్రభలకుండా నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ భారతీయ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జేసీ నారాయణరెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలుసుకొని వినతి పత్రం సమర్పించారు. దాదాపు 2లక్షల జనాభాతో విలీన, శివారు, మురికి వాడల నివాసిత ప్రాంతాల్లో కిక్కిరిసిన జనాభాతో ఉన్న మునిసిపాలిటీలో అధికారుల నిర్లక్ష్యం, మలేరియా అధికారుల బాధ్యతారాహిత్యం కారణంగా దోమలు విజృంభించి ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. ప్రతి వీధిలో చెత్త కుప్పలు పేరుకుపోవడంతో దోమలకు ఆవాసాలుగా మారాయని తెలిపారు. దోమల నివారణ కోసం మునిసిపాలిటీల్లో ఒక్క ఫాగింగ్ మిషన్ కూడా లేకపోవడం శోచనీయమని తెలిపారు. కనీసం దోమల నివారణకు బ్లీచింగ్, గ్యామాగ్జిన్, ఆయిల్ బాల్స్, బయోటిక్స్ వంటి తదితర రసాయనాలను చల్లాలని కోరారు.



జేసీకి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

వినతి పత్రం సమర్పించిన వారిలో పట్టణాధ్యక్షుడు నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, మునిసిపల్ ఫ్లోర్ లీడర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నూకల వెంకట నారాయణరెడ్డి, నాయకులు పెరిక మునికుమార్, జీవీ. యాదవ్, గడ్డం మహేశ్, మహేందర్, మల్లయ్య, సట్టు కృష్ణయ్య, సత్తయ్య, పకీరు మోహన్, పప్పుల శ్రీను, పోకల దరశథ, పోలోజు శ్రీనివాస్, శ్యాం పాల్గొన్నారు.

సమాచారం

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదానం చేస్తున్న ఎలైట్ సభ్యులు

నల్లగొండ టౌన్: అన్ని దానాల్లోకెల్లా రక్తదానం ఎంతో గొప్పదని, రక్తదానం ప్రాణదానంతో సమానమని లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ అధ్యక్షుడు కేవీఎన్‌వీ శర్మ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఎలైట్ ఆధ్వర్యంలో మంగళవారం రెడ్‌క్రాస్ భవన్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించి సుమారు 30 యూనిట్ల రక్తం ఇచ్చారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు శర్మ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి బోనగిరి సురేందర్, కోశాధికారి వాసిరెడ్డి హరిప్రసాద్, జిల్లా ఛైర్ పర్సన్ మల్యాల మల్లయ్య, కుకుడాల ఏడుకొండలు, సభ్యులు ఇంద్రారెడ్డి, జి.రవికుమార్, రఘునాథ్, చొల్లేటి అమరేందర్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పనులను వేగవంతం చేయాలి



పనులు పరిశీలిస్తున్న జడ్పీటీసీ

తిప్పర్తి: రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి తాగునీరు అందించడానికి వేల కోట్లతో చేపట్టిన మిషన్ భగీరథ పనులను కాంట్రాక్టర్లు, అధికారులు వేగవంతం చేయడానికి కృషి చేయాలని జడ్పీటీసీ తండు సైదులు గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో నిర్మాణంలో మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంక్‌ను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సైదులు గౌడ్ మాట్లాడుతూ భగీరథ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, ఇలా జరిగినట్లయితే ప్రభుత్వ లక్ష్యం ప్రకారం ప్రజలకు సకాలంలో తాగునీటిని అందించలేమన్నారు.

పైప్‌లైన్ నిర్మాణం చాలా వరకు పూర్తయినప్పటికీని ట్యాంకుల నిర్మాణమే నత్తనడకన సాగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు లొడంగి వెంకటేశ్వర్లు, నాగులంచ లక్ష్మణ్‌రావు, కొమ్ము గిరి, వెంకులు,వెంకన్న, శేఖర్ పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి

మాడ్గులపల్లి: మండలంలోని యూత్ సభ్యులు గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, డీజేలకు పర్మిషన్లు లేవని ఎస్ఐ సురేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొల్పే మండపాల వద్ద ఎలాంటి అవాంచనీయం సంఘటనలు చోటు చేసుకోకుండా గణేష్ ఉత్సవ సమితి సభ్యులు చూడాలన్నారు.

ఆంధ్రజ్యోతి
jyothimiryalguda
@gmail.com
5 మిర్యాలగూడ
నల్లగొండ ● బుధవారం 23 ఆగస్టు 2017

వ్యవసాయ ఉపకరణాల డీలర్లకు శిక్షణ

మిర్యాలగూడ రూరల్: వ్యవసాయ ఉపకరణాల డీలర్లకు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఏడీఏ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీఏ నర్సింహారావు మాట్లాడుతూ వ్యవసాయ పరిశోధన స్థానాలనుంచి వస్తున్న ఆధునిక పరిజ్ఞానం రైతులకు పూర్తిస్థాయిలో సరిపోవడం లేదన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందు డీలర్లు, ఉపకరణాల డీలర్ల ద్వారా నాణ్యత పరిరక్షణ, చట్టపరమైన అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం మేనేజ్ అనే డిప్లొమో కోర్సును ప్రవేశపెట్టినట్లు తెలిపారు. జిల్లాలో కంపసాగర్ కేవీకేలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కోర్సును పూర్తి చేసిన వారికి డిప్లొమా సర్టిఫికేట్లు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్బీ లక్ష్మీనారాయణ, ఏడీఏ శ్రీధర్‌రెడ్డి, ఏవో జయప్రద, డీలర్లు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



ఉత్సవ కమిటీలు రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలి

సాయిఈశ్వర్‌గౌడ్, టూటౌన్ సీఐ

ఆంధ్రజ్యోతి : గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

సీఐ : గణేష్ ఉత్సవాల సందర్భంగా పట్టణంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ పర్యవేక్షణ బలోపేతం చేస్తాం. శాంతి సమావేశాల ద్వారా ఇప్పటికే పలు సూచనలు, సలహాలు అందించాం.

ఆంధ్రజ్యోతి : ఉత్సకమిటీలకు మీరిచ్చే సూచనలు?

సీఐ : గణేష్ ఉత్సవకమిటీలు విధిగా తమ పేర్లను పోలీసులకు తెలిపి వివరాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఇప్పటి వరకు 45 విగ్రహాల రిజిస్ట్రేషన్ జరిగింది.

ఆంధ్రజ్యోతి : ఉత్సవ కమిటీలు పాటించాల్సిన కనీస జాగ్రత్తలేమిటీ..?

సీఐ : మండపాల వద్ద అధిక వెలుతురునిచ్చే విద్యుత్ దీపాలను అమర్చాలి. వలంటీర్లు నిరంత పర్యవేక్షణ కొనసాగించాలి.

● మిర్యాలగూడ అర్బన్

కాలుష్యం కోరల్లో చెరువులు



శెట్టిపాలెం వద్ద చిత్రపరక బంధంలో కలుస్తున్న వ్యర్థజలాలు

- రైస్ మిల్లుల నుంచి వచ్చే వ్యర్థాలతో రంగుమారుతోన్న చెరువుల్లోని నీరు
- మృత్యు వాతపడుతున్న చేపపిల్లలు

మిర్యాలగూడ అర్బన్ : నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై ఉన్న రైస్‌మిల్లు నుంచి వ్యర్థజలాలు మిర్యాలగూడ పట్టణం వారగా ఉన్న పందిర్లపల్లి (యాద్గార్‌పల్లి) చెరువులో వచ్చిచేరుతున్నాయి. ధాన్యం ఉడికించడంతో వెలువడే నీటిని ప్రత్యేక పైపులైన్ల ద్వారా బంధంలోకి వదులుతున్నారు. శెట్టిపాలెం గ్రామసమీపంలో ఉన్న బంధం వాగు గుండా ప్రవహిస్తున్న కలుషిత నీరు యాద్గార్‌పల్లి చెరువులోకి వచ్చి చేరుతోంది. చేరువులోకి వస్తున్న వ్యర్థజలాలతో చెరువునీరు రంగుమారి కలుషితమవుతోంది. దీంతో కార్బన్‌డైఆక్సైడ్, మిథైల్ ఆక్సైడ్ శాతం పెరిగి జలాలు త్వరగా వేడెక్కి జలచరాలు మృత్యువాత పడుతున్నాయి. రైస్‌మిల్లులో వాటర్‌ట్రీట్‌మెంట్ ప్లాంట్లు పనిచేయకపోవడమే దీనికి ప్రధాన కారణమని తెలుస్తోంది. చెరువులో నుంచి దుర్గంధం వస్తోందని సమీప గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పందిర్లపల్లి చెరువు ఎగువన సుమారు 12 రైస్ మిల్లులు నుంచి నిత్యం సుమారు 6ఎంఎల్‌టీల నీరు బయటకు వచ్చి చెరువునీటిలో కలుస్తున్నాయి. నీటి కలుషితం పెరగడంతో చేపలు మృత్యువాత పడుతున్నాయని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత జూన్‌లో నీటి కలుషితంతో సుమారు రూ.5లక్షల విలువైన చేపలు మృత్యువాడ్డాయని సొసైటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు నీటి కలుషితం పెరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



రంగుమారిన నీరు

చెరువు నీటికలుషితాన్ని అరికట్టాలి



రైస్ మిల్లుల నుంచి చెరువులోకి వస్తున్న కలుషిత నీటి కారణంగా చేపలు మృతి చెందాయి. దీంతో పడడంతో సొసైటీ సభ్యులకు నష్టం వాటిల్లుతోంది. చెరువులోకి కలుషిత జలాలు వచ్చిచేరకుండా అధికారులు చర్యలు చేపట్టాలి.

- కందరబోయిన శ్రీనివాస్ మత్స్యసహకారసంఘం అధ్యక్షుడు

కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలి: ఎమ్మెల్యే

మిర్యాలగూడ : కులమతాలకతీతంగా పండుగలు జరుపుకోవాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. వినాయకచవితి సందర్భంగా ఉత్సవ నిర్వాహకులకు మంగళవారం ఆయన పూజాసామాగ్రి, జెండాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నిమతాల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే పండుగ వినాయకచవితి అన్నారు. నిమజ్జన సమయానికి నాగార్జునాసాగర్ ప్రాజెక్టు నిండాలని, నియోజకవర్గంలోని వాడపల్లికి ఉధృతంగా నీరు రావాలని ఆకాంక్షించారు. పర్యావరణానికి హాని కలిగించకుండా ఉత్సవాలు జరుపుకోవాలని, మట్టి వినాయక విగ్రహాలకు పూజలు నిర్వహించడంతో పాటు సహజ సిద్ధమైన పసుపు, కుంకుమలతో బొజ్జగణపయ్యకు పూజలు చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకుడు నాగార్జునాచారి, మునిసిపల్ వైస్‌చైర్మన్ మగ్దూంపాషా, కౌన్సిలర్లు భార్గవ్, నవాబ్, మాజీద్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



ఉత్సవ కమిటీలకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే

ప్రభుత్వ వైద్యశాలలోనే సుఖప్రసవం

డిప్యూటీ డీఎంహెచ్‌వో కృష్ణకుమారి



కేసీఆర్ కిట్టును అందిస్తున్న కృష్ణకుమారి

దామరచర్ల : ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సుఖప్రసవం జరుగుతుందని డిప్యూటీ డీఎంహెచ్‌వో కృష్ణకుమారి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కేసీఆర్ కిట్లను పంపిణీ చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. ప్రభుత్వ వైద్యశాలల్లో పూర్తిస్థాయి వైద్యం అందుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఎంఆర్ వాక్సిన్ క్యాంపును పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారి శంకర్‌నాయక్, క్లస్టర్ సీహెచ్‌వో శ్రీనివాసస్వామి, సీహెచ్‌వో వెంకటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి: చైర్‌పర్సన్

మిర్యాలగూడ టౌన్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మునిసిపల్ చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మీ అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న పాఠశాల స్థాయి క్రీడాపోటీలను మంగళవారం తహసీల్దార్ మాలి కృష్ణారెడ్డి, ఎంపీడీవో వెంకటరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆటలపై పెరుగుతున్న ఆసక్తిని గుర్తించిన ప్రభుత్వం క్రీడాభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. పాఠశాల క్రీడల కార్యదర్శి మనోహరి మాట్లాడుతూ సీనియర్స్, జూనియర్స్ విభాగంలో నిర్వహించే ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్‌లలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను డివిజన్ స్థాయిలో నిర్వహించే క్రీడలకు ఎంపిక చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఒగ్గు జానయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొప్పుల రంగారెడ్డి, పీడీలు సత్యనారాయణరాజు, వెంకటరత్నం, వినోద, యశోద, అరుణ, వసంత, మల్లిఖార్జున్, కిరణ్ పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మునిసిపల్ చైర్మన్

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి: ఎంపీడీవో

దామరచర్ల : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని ఎంపీడీవో ఉమాదేవి, ఎక్సైజ్ సీఐ మురళీధర్ అన్నారు. మంగళవారం మండలంలోని కొండ్రపోలు గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్నెస్పీ కెనాల్ వెంట హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ సంజీవరెడ్డి, ఈవోఆర్డీ మసూద్‌శరీఫ్, ఏపీవో నాగేశ్వరరావు, కార్యదర్శి సత్యనారాయణచారి, ఎక్సైజ్ సిబ్బంది ఎస్‌కే. రహీం, కృష్ణ, యాదగిరి, గుర్వయ్య, బధ్యానాయక్ పాల్గొన్నారు.

ఘనంగా వెంకటరామారెడ్డి జయంతి

దామరచర్ల : రాజ బహద్దుర్ వేంకటరామారెడ్డి 149వ జయంతి సందర్భంగా మంగళవారం మండలకేంద్రంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రెడ్డి కులానికి ఈబీసీ రిజర్వేషన్లు కల్పించాలని సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో పడిగపాటి గుర్వారెడ్డి, కందుల నర్సింహారెడ్డి, అన్నెం కరుణాకర్‌రెడ్డి, ఎక్కలూరి లక్ష్మారెడ్డి, గజ్జెల వెంకటరెడ్డి, మోహన్‌రెడ్డి, గాలి విజయ్‌రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

దామరచర్ల : అక్రమంగా దామరచర్ల నుంచి గుంటూరు జిల్లా దాచేపల్లికి పీడీఎస్ బియ్యం తరలిస్తున్న ఆటోను మంగళవారం మండలంలోని వాడపల్లి గ్రామసమీపంలో నార్కట్‌పల్లి- అద్దంకి రహదారిపై పోలీసులు పట్టుకున్నారు. నాలుగున్నర క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని డ్రైవర్ పొట్టిసిరి సైదులును అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామన్‌గౌడ్ తెలిపారు.

'ఆధునికీకరణ పనుల్లో నాణ్యత పాటించాలి'

వేములపల్లి : సాగర్ ఆధునికీకరణ పనుల్లో భాగంగా ఎడమ కాల్వపై ఉన్న వంతెనల మరమ్మతు పనుల్లో నాణ్యతను పాటించాలని అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రం శివారులో చేపడుతున్న బ్రిడ్జి మరమ్మతు పనులను వారు పరిశీలించి మాట్లాడారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్లు పనులను ఇష్టాను సారంగా చేపడుతూ ప్రజాధనం వృథా చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు పందిరి రవి, బొంగర్ల వినోద్, పగడాల నాగయ్య, పుట్టల రవి, బొంగర్ల బాలకృష్ణ, శ్రీహరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ టౌన్ : సినీహీరో చిరంజీవి జన్మదిన వేడుకలను అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమాన సంఘం అధ్యక్షుడు ఉబ్బపల్లి వెంకన్న మాట్లాడుతూ అభిమానులు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేశారు. అనాథలకు స్వీట్లు పంచిపెట్టి, ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శివ, సైదులు, శ్రీనివాసరెడ్డి, గోనీ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.60, వంకాయ 30, పచ్చిమిర్చి 44, బెండ 24, దొండ 24, దోసకాయ30, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లిగడ్డ26, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.140

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ — జయ జానకి నాయక
శ్రీనివాస — ఫిదా
వెంకటేశ్వర — నేనే రాజు నేనేమంత్రి

● మిర్యాలగూడ టౌన్

వరుస హత్యల కలకలం

- భూతగాదాలు, రియల్, ఫైనాన్స్ వ్యాపారాలు
- వివాహేతర సంబంధాలూ కారణమే
- పక్కా ప్లాన్‌తో హత్యలకు పాల్పడుతున్న నిందితులు
- పలుచోట్ల సెటిల్‌మెంట్ల పేర్లతో దాడులు
- శివారు ప్రాంతాల్లో సైతం మర్డర్లకు ప్రణాళికలు

నల్లగొండ: మొన్నటికి మొన్న నల్లగొండ నడిబొడ్డులో ఓ రియల్ వ్యాపారి దారుణ హత్య. తాజాగా భూతగాదాలతో ఇద్దరు అన్నదమ్ముల జంట హత్యలు. కారణాలు ఏమైనప్పటికీ హత్యలకు ప్రణాళికలు రూపొందించడం, వరుసగా అలాంటి సంఘటనలు జరుగుతుండటంతో జిల్లాలో కలకలం ఏర్పడింది. ఒళ్లు గగుర్లు పొడిచే విధంగా నిందితులు హత్యలకు పాల్పడుతున్నారు. కత్తులు, గొడ్డళ్లు, తల్వార్లతో దాడులు చేస్తూ పోలీసులకు సవాళ్లు విసురుతున్నారు. హత్య చేసి కొద్ది రోజుల్లోనే జైలు నుంచి బయటికి వచ్చి యధేచ్ఛగా సంచరిస్తున్నారు. భవిష్యత్‌లో సాక్ష్యాలను తారుమారు చేయొచ్చన్న ధీమాతోనే హత్యలకు నిందితులు వెనుకాడటం లేదు. గత కొన్ని నెలల క్రితం కనగల్ మండలం చిన్నమాధారంలో ఫైనాన్స్ డబ్బుల వసూళ్ల కోసం వెళ్ళిన ఇద్దరు వ్యక్తులకు వేటాడి వేటాడి చంపిన విషయం తెలిసిందే. ప్రధానంగా భూతగాదాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, ఫైనాన్స్ వ్యాపారాలు, వివాహేతర సంబంధాలు కూడా కారణాలు అవుతున్నాయి. వరుసగా హత్యలు చోటు చేసుకుంటుండటంతో పోలీస్ యంత్రాంగం సైతం కలవరానికి గురవుతూ ఇలాంటి హత్యలు పునరావృతం కాకుండా ఉండేందుకు పకడ్బందీ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. తిప్పర్తి మండల పరిధిలోని అనిశెట్టిదుప్పలపల్లి గ్రామ సమీపంలో అద్దంకి రహదారి పక్కన సోమవారం ఉదయం గుర్తు తెలియని కాలిపోయిన శవం లభ్యమైంది. సంఘటనా స్థలంలో టైర్లతో కాలుతున్న శవాన్ని కాల్చిన ఆనవాళ్లు ఉన్నాయి. స్థానికులు చూసి మంటలు ఆర్పేసే ప్రయత్నం చేయగా అప్పటికే శవం గుర్తు పట్టని విధంగా కాలిపోయింది. గత ఏడాది జనవరి 19న ఇదే మండలంలోని ఇండ్లూరులో ఓ గుర్తు తెలియని వ్యక్తిని హత్య చేసి కాల్చివేశారు. అయితే ఇప్పటి వరకూ నిందితులను పోలీసులు పట్టుకోలేకపోయారు.

వరుస హత్యలతో కలకలం...



కురంపల్లిలో హత్యకు గురైన అన్నమయ్య మృతదేహం

జిల్లాలో వరుస హత్యలు చోటు చేసుకుంటున్నాయి. గత నెల 20న జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో ఉన్న ఓ హోటల్‌లో భూ పంచాయతీ పై సెటిల్‌మెంట్ కోసం కూర్చుని అకస్మాత్తుగా దాడి చేసి సైదయ్య చౌదరి అనే రియల్ ఎస్టేట్ వ్యాపారిని హత మార్చడం కలకలానికి దారి తీసింది. ఉదయం 10 గంటల సమయంలోనే హత్య చేసి నిందితులు తాపీగా వెళ్లిపోయారు. నకిరేకల్ మండలంలో మూసీ రోడ్డులో గల 18 ఎకరాల భూ వివాదం ఈ హత్యకు దారి తీసింది. పోలీస్ హెడ్‌క్వార్టర్స్ కూతవేటు దూరంలో ఉండటంతోపాటు గడియారం సెంటర్‌లో కూడా పోలీసులు సంచరిస్తున్న సమయంతోపాటు సీసీ కెమెరాలు కూడా నిఘా చేసినప్పటికీని నిందితులు యధేచ్ఛగా హత్యకు పాల్పడటం గమనార్హం. ఇక మంగళవారం నాడు కనగల్ మండలం కురంపల్లి గ్రామంలో దాసరి ఆంజనేయులు, దాసరి అన్నమయ్య అనే ఇద్దరు అన్నదమ్ములను ప్రత్యర్థులు మాటువేసి దారుణంగా హత్య చేశారు. కత్తులు, గొడ్డళ్లతో దాడి చేశారు. ఐదుగురు వ్యక్తులు హత్యకు పాల్పడగా ఇద్దరు వ్యక్తులు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ హత్యకు భూ వివాదాలే కారణమయ్యాయి. కనగల్ మండలంలో జరిగిన ఈ జంట హత్యలు పోలీస్ యంత్రాంగానికి సవాళ్లు విసిరాయని చెప్పవచ్చు. జూలై 7న నల్లగొండ మండలంలోని గుంటకింది అన్నారంకు చెందిన మహేందర్‌రెడ్డిని అనే వ్యక్తిని సైతం భూతగాదాల నేపథ్యంలో దారుణంగా హత్య చేశారు. భూముల కొనుగోలు విషయంలో ఏర్పడిన మనస్పర్ధలు ఈ హత్యకు దారి తీశాయి. జూలై 11న అనుమానస్పదంగా మృతి చెందిన మేష్యా అనే వ్యక్తి హత్య కేసులో ఆస్తి కోసం అతని సమీప బంధువులు హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. రెండున్నర ఎకరాల పొలం కోసం హత్యకు పాల్పడ్డారు. జూలై 13న జిల్లా కేంద్రంలోని పద్మానగర్‌కు చెందిన శోభన్‌బాబు అనే యువకున్ని హైదరాబాద్‌లో అతని స్నేహితులు హత మార్చిన విషయం తెలిసిందే. జూన్ 30న చిట్యాల మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహేతర సంబంధం వల్ల ఓ మహిళను బావను హత్య చేసిన సంఘటన సంచలనానికి దారి తీసింది. ప్రియుడితో కలిసి ఆమె ఈ హత్యకు ప్రణాళిక రూపొందించి హత మార్చేలా పన్నాగం రూపొందించి హత్య చేసిన విషయం తెలిసిందే. స్నేహితుని భార్యతో అసభ్యంగా ప్రవర్తించినందుకు గానూ ఓ ఆటో డ్రైవర్‌ను హత మార్చిన విషయం తెలిసిందే. మర్రిగూడ మండలం శివన్నగూడెం గ్రామానికి చెందిన మహేందర్‌రెడ్డి ఆటో నడుపుతూ జీవిస్తుండేవాడు. నాంపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన స్నేహితుడి భార్యతో అసభ్యంగా ప్రవర్తిస్తుండటంతో ఆమె భర్త హత మార్చాడు. జూలై 30న చండూరు మండలం ఇడికుడ గ్రామంలో వెంకటమ్మ అనే మహిళ హత్యకు గురైంది. వివాహేతర సంబంధం వద్దనందుకు గాను నిందితుడు ఆమెను దారుణంగా హత్య చేశాడు.

ఆరేళ్లలో వందలాది గుర్తు తెలియని హత్యలు...

జిల్లాలో ఆరు సంవత్సరాలుగా గుర్తు తెలియని వ్యక్తుల హత్యలు పెద్దఎత్తున చోటు చేసుకుంటున్నాయి. అయితే ఏళ్లు గడుస్తున్నా కూడా వారి వివరాలు గుర్తించే పరిస్థితి లేకుండా పోయింది. చాలా కేసులను పోలీసులు మూసివేశారు. జిల్లా సరిహద్దులతోపాటు శివారు ప్రాంతాల్లో సైతం హత్యలు చోటు చేసుకుంటున్నాయి. సోమవారం నాడు తిప్పర్తి మండలం అనిశెట్టిదుప్పలపల్లి గ్రామ శివారులో జరిగిన గుర్తు తెలియని వ్యక్తి హత్య కూడా శివారులో అద్దంకి రహదారి పక్కన చోటు చేసుకుంది. ఇక 2012లో 77 మంది పురుషులు, 46 మంది స్త్రీలు హత్యకు గురి కాగా 2013లో 66 మంది పురుషులు, 39 స్త్రీలు హత్యకు గురయ్యాయి. అయితే ఇప్పటి వరకూ వారెవరనేది గుర్తించకపోగా నిందితులను కూడా పట్టుకోలేదు. 2014లో 47 మంది పురుషులు, 61 మంది స్త్రీలు, 2015లో 26 మంది పురుషులు, 12 స్త్రీలు, 2016లో 14 మంది పురుషులు, 11 మంది స్త్రీలు హత్యకు గురయ్యారు. ఇక 2017లో జూలై నెలాఖరు వరకు 16 మంది పురుషులు, 8 స్త్రీలు హత్యకు గురయ్యారు. అయితే ఈ హత్యలు జిల్లాతోపాటు ఉమ్మడి జిల్లాలోని సరిహద్దుల్లో కూడా చోటు చేసుకుంటున్నాయి. గత ఏడాది తిప్పర్తి మండలం చినసూరారంలో అర్ధరాత్రి ఓ వృద్ధురాలిని హత్య చేశారు. అయితే వారు బీహార్ నిందితులు అనే అనుమానంతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గుంటూరు జిల్లా పోలీసులు వచ్చి పరిశీలించి వెళ్లారు. అయితే ఇప్పటి వరకూ ఇటు తిప్పర్తి పోలీసులు, ఏపీ పోలీసులు నిందితులను పట్టుకోలేకపోయారు.



అనిశెట్టిదుప్పలపల్లి వద్ద కాలిన శవాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

హక్కులను కాపాడుకోవాలి

నల్లగొండ అర్బన్: రాజ్యాంగం మనకిచ్చిన హక్కులను కాపాడుకుంటూ అవినీతి రహిత సమాజాన్ని స్థాపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి బి.చంద్రకుమార్ అన్నారు. మంగళవారం స్థానిక నీలగిరి డిగ్రీ, పీజీ కళాశాలలో రాజ్యాంగ పరిపాలన పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాజ్యాధికారం అనేది వంశ పారంపర్యం, ఎవరి సొత్తూ కాదని, సామాన్యుడికి, ధనవంతునికి ఒకే రకమైన అధికారాలు ఉండే అధికారాలు ఉండే విధంగా సమాజాన్ని నిర్మించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు, యువకులపై ఉందన్నారు. నవ సమాజ నిర్మాణం కోసం విద్యార్థులు, యువకుల పాత్ర కీలమని పేర్కొన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకొని అవినీతి లేని సమాజాన్ని ఎన్నుకోవాలని యువతకు సూచించారు. కుల, మతాలకతీతంగా విద్యార్థి దశ నుంచే నాయకత్వం, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని మంచి పౌరులుగా జీవించాలని కోరారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్‌రెడ్డి, సాంబశివరావు, పి.మధుసూదన్ విద్యార్థులు పాల్గొన్నారు.

27న పాఠశాల విద్యార్థులకు పోటీలు

నల్లగొండ టౌన్: మరుగున పడుతున్న జానపదాలను వెలికితీసే ప్రయత్నంలో భాగంగా నల్లగొండ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీ ఆదివారం ఉద యం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు స్థానిక ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో పాఠశాల విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహించనున్నట్లు నల్లగొండ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఎన్‌సి డేవిడ్ రాజు, అధ్యక్షుడు పి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్స్, సీనియర్స్ విభాగంలో పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులతో పాటు, ఉత్తమ ప్రతిభ కనబర్చిన 15 మందిని ఎంపిక చేసి త్వరలో తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించే జానపద గేయాల ఆడియో, వీడియోల్లో అవకాశం కల్పించనున్నట్లు వారు తెలిపారు. వివకాలకు 8978397072 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

హైపవర్ విద్యుత్ టవర్లను తొలగించాలి

- సోలార్ పవర్ ప్లాంట్ ఎదుట గ్రామస్తుల ధర్నా

నాంపల్లి: జనావాసాల అతి సమీపంగా నిర్మిస్తున్న సోలార్ హైపవర్ విద్యుత్ టవర్లను తొలగించాలని పస్నూరు పంచాయతీ పరిధిలోని నామనాయక్‌తండా గ్రామస్థులు మంగళవారం సోలార్ పవర్ ప్లాంట్ ఎదుట ధర్నాకు దిగారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సూరజ్ కిరణ్ రెనెవబుల్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటడ్ సహకారంతో స్టెర్లింగ్ ఎండ్ విల్సన్ కంపనీ ఆధ్వర్యంలో పస్నూరు గ్రామ శివారులో 25 మెగావాట్ల సామర్థ్యంలో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు చేపట్టారు. ఇక్కడ సోలార్ ద్వారా ఉత్పత్తి కానున్న విద్యుత్‌ను ఇక్కడికి 15కిలోమీటర్ల దూరంలోని కొండమల్లేపల్లి మండలం శేరిపల్లి 220 కేవీఏ సబ్‌స్టేషన్‌కు సరఫరా చేయనున్నారు. ఇందు కోసం 220 కేవీఏ సామర్థ్యం కలిగిన 38 హైపవర్ విద్యుత్ టవర్లను నిర్మిస్తున్నారు. కాగా మండలంలోని పస్నూరు పంచాయతీ నామనాయక్‌తండాకు అతి సమీపంగా ఈ టవర్ల నిర్మాణం చేపట్టడంతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. హైపవర్ విద్యుత్ టవర్ల వల్ల వెలువడే రేడియేషన్ వల్ల గ్రామ ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సోలార్ కంపెనీ ప్రతినిధులకు, అధికారులకు మూడు నెలలుగా మొరపెట్టుకుంటున్నా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనుల మొర ఆలకించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ దళారుల ద్వారా పనులు చేపడుతున్నారని ఆరోపించారు. జనావాసాల సమీపంలో ఏర్పాటు చేసిన హైపవర్ విద్యుత్ టవర్లను తొలగించకుంటే ఆమరణ నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.

కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేపావత్ పరుశురాం, వార్డుసభ్యులు వడ్త్య పంత్య, వడ్త్య శంకర్, కామిశెట్టి ఆంజనేయులు, వడ్త్య రమేష్, దేపావత్ రాములు, రమావత్ సోమ్లా, ఏ.వీ.చారి, వడ్త్య బాల్‌కోటి, వి.నామానాయక్, దేపావత్ బిక్యా, సేవ్యా, భాస్కర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సోలార్ పవర్ ప్లాంట్ ఎదుట ధర్నా చేస్తున్న నామనాయక్‌తండా వాసులు

సినిమా టిక్కెట్లు అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు

నల్లగొండ టౌన్: సినిమా థియేటర్లలో ఎమ్మార్పీ రేట్ల కంటే అధిక ధరలకు కూల్ డ్రింకులు, ఇతర తిను బండారాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తూనికలు, కొలతల శాఖ జిల్లా అధికారి పి.రామకృష్ణ అన్నారు. పట్టణంలోని పీవీఎన్ సినీమ్యాక్స్ నందు అధిక ధరలకు తినుబండారాలు, కూల్ డ్రింకులను విక్రయిస్తున్నారంటూ వచ్చిన ఫిర్యాదుల మేరకు తూనికలు, కొలతల శాఖ సిబ్బంది వినియోగదారుల సంఘాల సభ్యులతో కలిసి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో అధిక ధరలకు విక్రయాలు జరుపుతున్నట్లుగా గుర్తించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా తూనికలు కొలతల శాఖ జిల్లా అధికారి రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా లోని పలు థియేటర్లపై ఇలాంటి ఆరోపణలు వచ్చాయని ఆయా థియేటర్లలో కూడా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. థియేటర్ల యాజమాన్యాలు కూడా నిర్ణీత ధరలకే విక్రయాలు జరిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారులు ఎవరైనా మోసపోయినట్లైతే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో ప్రజ్ఞ వినియోగదారుల సంఘం అధ్యక్షుడు కట్టెకోల నరసింహారావు పాల్గొన్నారు.

మినీ లోకం



మంచి మాట



అగ్నిని.. రుణాన్ని.. అదుపులో ఉంచకపోతే అవి నిన్ను దహించి వేస్తాయి.

● టాల్‌స్టాయ్

గ్రంథాలయాలకు నిధుల కొరత



- అరకొరగా వస్తున్న సెస్
- 8 శాతం నిబంధన గాలికి
- పుస్తకాల కొనుగోలుకు ఇబ్బందులు
- పోస్టులను భర్తీ చేయని ప్రభుత్వం
- సమస్యల నిలయంగా విజ్ఞాన భాండాగారాలు
- ఐదేళ్లుగా ఉమ్మడి జిల్లాలో ఇదే పరిస్థితి
- చైర్మన్లు బాధ్యతలు స్వీకరించేదెన్నడో?

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

విజ్ఞాన భాండాగారాలకు నిధుల కొరత ఏర్పడింది. ప్రభుత్వం నుంచి అరకొర సాయమే ఉండగా మునిసిపాలిటీలు, గ్రామ పంచాయతీల నుంచి ఇవాల్సిన సెస్ కూడా అంతంత మాత్రంగానే వస్తోంది. దీంతో గ్రంథాలయాలు సమస్యలకు నిలయాలుగా మారాయి. సిబ్బంది కొరత, అరొకర పుస్తకాలు, సదుపాయాలు లేకపోవడంతో పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతకు విలువైన పుస్తకాలు అందుబాటులో లేకుండా పోతున్నాయి.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 67 గ్రంథాలయాలు ఉండగా, అందులో 94 మంది ఉద్యోగులకు కేవలం 34 మంది మాత్రమే పనిచేస్తున్నారు. దశాబ్దాలుగా ఉద్యోగ నియామకాలు లేవు. నకిరేకల్‌లో గ్రంథాలయానికి ఉన్న మండల స్థాయి అధికారికి అదనంగా తిప్పర్తి, శాలిగౌరారం మండలాలకు బాధ్యతలు ఇచ్చారు. ఆయన ఈ బాధ్యతలు నిర్వహించడం భారంగా మారింది. అదే విధంగా ఉమ్మడి జిల్లాలోని 67 గ్రంథాలయాల్లో నాలుగు మినహా మిగతావి సొంత భవనాల్లో ఉన్నా అవి శిథిలావస్థకు చేరాయి. అవి మరమ్మతులకు సైతం నోచుకోవడం లేదు. శిథిలావస్థకు చేరిన భవనాలు వర్షాకాలంలో కురుస్తున్నాయి.

అందని సెస్ సొమ్ము

నల్లగొండ జిల్లా కేంద్ర గ్రంథాలయం గ్రేడ్-1గా ఉన్నప్పటికీ నిధుల కొరతతో ఆటు పోట్లు ఎదుర్కొంటోంది. భవనం శిథిలావస్థకు చేరింది. ఇదిలా ఉండగా, మునిసిపాలిటీలు, గ్రామ పంచాతీల నుంచి గ్రంథాలయాలకు సెస్ రావడం లేదు. ఈ గ్రంథాలయాలకు మునిసిపాలిటీల నుంచి రూ.9కోట్ల 50లక్షల 59వేల 764 సెస్ రావాల్సి ఉంది. ఐదుళ్లుగా సెస్ చెల్లింపులు నిలిచిపోయాయి. ఇంటి పన్ను చెల్లింపుల నుంచి 8 శాతం గ్రంథాలయాలకు సెస్ రూపంలో రావాలి. కానీ మునిసిపాలిటీలు, పంచాయతీలు దీన్ని మరిచాయి. మునిసిపాలిటీల నుంచి రూ.9కోట్లకు పైగా సెస్ రావాల్సి ఉండగా, కేవలం రూ.61లక్షల 65వేల 600 మాత్రమే వచ్చాయి. పంచాయతీల నుంచి రూ.29 కోట్ల 17లక్షల 88వేల 911కు రూ.18 కోట్ల 15 లక్షలు వచ్చాయి. ఇంకా రూ.11 కోట్లకు పైగా సెస్ రావాల్సి ఉంది. గ్రంథాలయాల అభివృద్ధి కోసం మునిసిపాలిటీలు, గ్రామ పంచాయతీల నుంచి తప్పని సరిగా సెస్‌ను ఇవ్వాలన్న చట్టం ఉన్నా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక ఈ చెల్లింపులు నిలిచిపోయాయి.


సమస్యలకు నిలయాలు

ఉమ్మడి జిల్లాలోని 67 గ్రంథాలయాల్లో 34 లక్షల పుస్తకాలు ఉండగా, 10 వేల మంది పాఠకులు సభ్యులుగా ఉన్నారు. నిత్యం లక్ష మందికి పైగా పాఠకులు గ్రంథాలయాలకు వస్తున్నారు. గ్రేడ్-1 స్థాయి గ్రంథాలయాలు 3, గ్రేడ్-2 స్థాయి 3, గ్రేడ్-3 స్థాయి 61 గ్రంథాలయాలు ఉన్నాయి. పాత జిల్లాలో ప్రతి మండల కేంద్రంలో ఒక శాఖా గ్రంథాలయం ఉండగా పునర్విభజన అనంతరం కొత్తగా ఏర్పడిన మండల కేంద్రాల్లో గ్రంథాలయాల ఏర్పాటు ప్రతిపాదనలు రూపొందించలేదు. గ్రంథాలయాల్లో కూర్చోవడానికి సరిపడా కుర్చీలు, బల్లాలు, పుస్తకాలు భద్ర పరిచే ర్యాక్‌లు లేవు. ఇదిలా ఉండగా, ఉమ్మడి జిల్లాల్లోని గ్రంథాలయాలకు చైర్మన్లను ప్రభుత్వం ప్రకటించినా నేటి వరకు నియామక పత్రాలు అందజేయలేదు. చైర్మన్లు బాధ్యతలు తీసుకుంటే కొంతలో కొంతైనా సెస్, నిధులు రాబట్టి గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేసే అవకాశం ఉంది.

కామ్రేడ్ల మరో ప్రయోగం

- టీ-మాస్ పేరుతో మరో వేదిక
- వెనుకబడిన వర్గాల నాయకత్వంలో ముందుకు
- నేటి ప్రారంభ సభకు హాజరు కానున్న తమ్మినేని, గద్దర్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)



సామాజిక పోరాటంలో వెనకబడ్డామన్న అంశాన్ని గుర్తించిన సీపీఎం, సీపీఐ పక్షాలు ఆయా వర్గాలకు చేరువయ్యేందుకు ఎత్తుగడలు ప్రారంభించాయి. అందులో భాగంగా దేశవ్యాప్తంగా లాల్-నీల్ ఎజెండాతో ముందుకు వెళ్తున్నాయి. దండలో దారం మాదిరిగా ఉంటూ వెనుకబడిన వర్గాలకు సంబంధించిన సామాజిక, ఆర్థిక సమస్యలపై పోరాటం, దాన్ని మరింత ముందుకు తీసుకెళ్లి ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కల్పించడమే లక్ష్యంగా కామ్రేడ్లు కొత్త ఎత్తుగడతో ముందుకు వెళ్తున్నారు. అందులో భాగంగా టీ-మాస్ (ప్రజా సంఘాల ఐక్య వేదిక) పేరిట రాష్ట్ర వ్యాప్తంగా కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. వెనకబడిన సామాజిక వర్గాల సమస్యలే కేంద్రంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గతంలో సుదీర్ఘ పాదయాత్ర చేశారు. దీంతో ఆ వర్గాల అంశాలపై అవగాహన ఉన్న నేతగా టీ-మాస్ నిర్మాణంలో తమ్మినేని ముందడుగు వేశారు. వెనుకబడిన సామాజిక వర్గాలను చైతన్యం చేసే క్రమంలో ఆట-పాటల ద్వారా ఆది నుంచి కృషి చేస్తున్న గద్దర్ సైతం కామ్రేడ్లతో కలిసి పయనించనున్నారు. ప్రధానంగా వివిధ వెనుకబడిన కులాల నాయకులను చేరదీసి అందరి సమస్యలను గుర్తించి వాటిపై సమర భేరి మోగించడమే టీ-మాస్ ఎజెండా. చిట్యాల మండలంలో రాంకీ కంపెనీ రైతుల భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న అంశంపైనా టీ-మాస్ పోరాటం మొదలు పెట్టింది. ఈ తరహాలోనే టీ-మాస్ భవిష్యత్ కాలంలో పనిచేయనుంది. మాదిగ, మాల పోరాట సమితులు, బీసీ సంఘాలు, ముస్లీం, మైనార్టీలను టీ-మాస్‌లో భాగస్వాములుగా చేస్తున్నారు. ఇంతకాలం విడివిడిగా పలు వేదికల్లో పనిచేసిన నాయకులందరినీ ఏక తాటిపైకి తీసుకొచ్చి కనీస ఉమ్మడి ఆందోళన కార్యక్రమాన్ని ఖరారు చేయనున్నారు. ఈ పోరాటాల్లో టీ-మాస్, అందులోని నాయకత్వం ఉత్సాహంగా పనిచేసి ప్రజల్లో మంచి ఆదరణ పొందింతే వచ్చే ఎన్నికల్లో ఉమ్మడిగా బరిలో దిగే విధంగా కామ్రేడ్లు ఆలోచన చేస్తున్నారు. సీపీఎం, సీపీఐతోపాటు వాటి అనుబంధ సంఘాల నాయకులు టీ-మాస్ ఏర్పాటులో కీలక భూమిక పోషిస్తున్నారు. వారు వెన్నుతట్టి బలహీన వర్గాల నాయకులను ముందుపెట్టి ప్రజాదరణ పొందేలా కార్యాచరణ సిద్ధం చేశారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో జిల్లాల వారీగా కమిటీల నిర్మాణం, సభలు శరవేగంగా నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. అందులో భాగంగా ఈనెల 23 బుధవారం నల్లగొండలో టీ-మాస్ ఆవిర్భావ సభ జరగనుంది. ఈ సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ప్రజాయుద్ధ నౌక గద్దర్‌తోపాటు పలువురు నాయకులు హాజరుకానున్నారు.

నిఘా నీడలో మోడల్ స్కూళ్లు





వేములపల్లి మోడల్ స్కూల్, (ఇన్‌సెట్‌లో) ఏర్పాటుచేసిన సీసీ కెమెరా, పర్యవేక్షిస్తున్న ప్రిన్సిపాల్

- ఉమ్మడి జిల్లాలో 33 పాఠశాలలు
- ఒక్కో పాఠశాలకు 21 సీసీ కెమెరాలు
- నిర్వహణపై పెరిగిన పర్యవేక్షణ
- నెలరోజుల వరకు డాటా పదిలం

(వేములపల్లి)

విద్యార్థులకు భద్రత కల్పించడంతోపాటు పర్యవేక్షణ చర్యలను బలోపేతం చేసేందుకు మోడల్ స్కూళ్లలో సీసీ కెమెరాలు బిగించారు. పది, ఇంటర్ వార్షిక పరీక్షలను సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించగా, అందులో భాగంగా ఈ ఏడాది మోడల్ స్కూళ్లలో వాటి ఏర్పాటుకు విద్యాశాఖ శ్రీకారం చుట్టింది.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 33 మోడల్ స్కూళ్లలో సీసీ కెమెరాలు అమర్చారు. ఒక్కో స్కూల్‌కు 21 సీసీ కెమెరాలను ప్రభుత్వం సరఫరా చేసింది. పాఠశాల ఆవరణ, తరగతి గదుల్లో 14 కెమెరాలు, బాలికల వసతి గృహాల్లో 7 సీసీ కెమెరాలను బిగించి ప్రిన్సిపాల్ గదిలో మానిటర్ ఏర్పాటు చేశారు. దీంతో నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి-భువనగిరి జిల్లాల పరిధిలోని మోడల్‌స్కూళ్లన్నీ సీసీ కెమెరాల నిఘా నీడలోకి వచ్చాయి. ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థినులకు హాస్టల్ వసతి కల్పిస్తున్నారు. మూడేళ్లుగా విద్యార్థినులకు వసతి కల్పిస్తూ కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన చేస్తుండగా, కొన్ని పాఠశాలల్లో సమయపాలన కొరవడింది. కొందరు ఉపాధ్యాయులు విధులకు డుమ్మా కొడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేగాక తరగతి గదిలో విద్యార్థుల క్రమశిక్షణ లోపిస్తోంది. వీటన్నింటినీ గాడిలో పెట్టేందుకు, తరగతి గదుల్లో ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల నడవడికను పసిగట్టేందుకు సీసీ కెమెరాలు ఉపకరిస్తున్నాయి. అదేవిధంగా మండలాల పరిధిలోని మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్థినులు పాఠశాల ఆవరణలోని వసతి గృహాల్లో కొన్నేళ్లుగా ఉంటూ విద్యాభ్యాసం సాగిస్తున్నారు. గ్రామాల శివారుల్లో నిర్మించిన హాస్టల్ కావడంతో విద్యార్థినులకు భద్రత కల్పించేలా సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయి.

693 సీసీ కెమెరాలు

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి-భువనగిరి జిల్లాల పరిధిలోని 33 మోడల్ స్కూళ్లకు 693 సీసీ కెమెరాలు సరఫరా చేశారు. జూలై మాసాంతంలో వచ్చిన వీటిని ప్రస్తుతం బిగించారు. దీంతో ఫుటేజీల ఆధారంగా ప్రిన్సిపాళ్లు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. పాఠశాల, హాస్టల్ ప్రవేశ ద్వారం, వరండా, భవనంపై కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటి సహాయంతో పాఠశాల, హాస్టళ్లకు వచ్చిపోయే వ్యక్తుల కదలికను సైతం పసిగట్టేందుకు ఇవి ఉపకరిస్తున్నాయి. సీసీ కెమెరాల డాటాను నెలరోజుల పాటు నిక్షిప్తం చేసేందుకు వీలుగా మెమోరీని కూడా సమకూర్చారు.

● పర్యవేక్షణ సులభతరమైంది



పాఠశాల, వసతి గృహాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో సిబ్బంది పనితీరు, విద్యార్థుల నడవడికను ఆఫీసుగదిలో కూర్చొని సులభంగా పర్యవేక్షించే అవకాశం లభించింది. వరండాలో ఏర్పాటు చేసిన కెమెరాల సహాయంతో పాఠశాల ఆవరణలోకి వచ్చిపోయే బయటి వ్యక్తుల కదలికను సైతం పసిగట్టవచ్చు. తరగతి గదుల్లో ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనించవచ్చు. ఈ విద్యాసంవత్సరంలో పది, ఇంటర్ వార్షిక పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరిగే అవకాశముంది.

- మంజువాణి, ప్రిన్సిపాల్, వేములపల్లి

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం



నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.20 (అడుగులు)
(115.63 టీఎంసీలు)

నీటి విడుదల


ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 362 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 509 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 509 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 781.90 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 638.45 అడుగులు
ఇన్‌ఫ్లో : 176 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.71 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20 అడుగులుగా నమోదైంది.

ఆంధ్రజ్యోతి పరిశీలన

దేశంలోనే అత్యంత రద్దీ రహదారుల్లో ఒకటైన హైదరాబాద్ - విజయవాడ 65వ నెంబర్ జాతీయరహదారిపై భద్రత కరువైంది. ఈ రహదారిపై నిత్యం వేలాది మంది ప్రయాణికులు, వందలాది వాహనాలు ప్రయాణిస్తున్నా భద్రత లేకుండా పోయింది. హైవేపై నిరంతరం నిఘా పెట్టాల్సిన హైవే పోలీసింగ్ జాడలేదు. జాతీయ రహదారిని నీడలా వెంటాడాల్సిన సీసీ కెమెరాలు సైతం నామమాత్రంగా పని చేస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలకు నిత్యం సాధారణ వస్తువు నుంచి విలువైన వస్తువుల వరకు సరుకు రవాణా జరుగుతుంటాయి. జాతీయరహదారిపై భద్రత, డొల్లతనం వెల్లడవుతుండడంతో దుండగులకు ఈ రహదారి అనువుగా మారింది. విలువైన సరుకులను దోపిడీ చేసేందుకు ఈ రహదారిని ఎంచుకొని దోపిడీలకు పాల్పడుతున్నారు. అంతేకాకుండా కొన్ని చోట్ల తాము అమర్చుకున్న వాహనంలోనే ప్రయాణికుల్లా ఎక్కి వాహనం నిర్జన ప్రాంతాలకు చేరగానే వాటిని దారి మళ్లించి అందులో ఉన్న ప్రయాణికులను నిలువు దోపిడీ చేస్తున్నారు. వీటిని పరిశీలిస్తే జాతీయ రహదారిపై అడుగడుగునా నిఘా డొల్లతనం వెల్లడవుతోంది.

● *చౌటుప్పల్, చౌటుప్పల్ రూరల్*



హైవేపై జాడలేని నిఘా

- జాతీయరహదారిపై భద్రత డొల్ల
- పని చేయని సీసీ కెమెరాలు
- కనిపించని పెట్రోలింగ్ వాహనాలు
- రెచ్చిపోతున్న దోపిడీదారులు
- అక్రమాలకు అడ్డాగా హైవే



హైజాక్ చేసిన సిగరెట్ల లోడ్ కంటెయినర్ (ఫైల్)

సంచలనం కలిగించిన సిగరెట్ కంటెయినర్ హైజాక్

ఈ నెల 20న చౌటుప్పల్ మండలం ఖైతాపురం శివారులోని జాతీయ రహదారి పై సినీ ఫక్కీలో లారీని హైజాక్ చేసి రూ.4కోట్లపై చిలుకు విలువైన సిగరెట్‌లను అపహరించడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. అంబర్‌పేట జాతీయ రహదారి వద్ద లారీని హైజాక్ చేసి 30కిలోమీటర్ల వరకు కంటెయినర్ లారీ ప్రయాణించినా పోలీసులకు సమాచారం లేకపోవడం గమనార్హం. బాధితుడు ఫిర్యాదు చేసేంత వరకు హైజాక్‌చేసిన విషయాన్ని పోలీసులు పసిగట్టలేదు. జాతీయరహదారిపై అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశామని పోలీసులు చెప్పుకుంటున్నప్పటికీ ఎక్కడా నిఘా వ్యవస్థ కనిపించడం లేదు.

జాతీయరహదారిపై వెలగని హైమాస్ట్ లైట్లు

జాతీయ రహదారిపై హైమాస్ట్ లైట్లు కూడా వెలగడం లేదు. సర్వీస్ రోడ్లపై ఏర్పాటు చేసిన వీధి లైట్లు తరచుగా మరమ్మతులకు గురవుతున్నాయి. నెలలు గడుస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదు. పట్టణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ వీధి లైట్లు లేకపోవడంతో నిరుపయోగంగా మారుతున్నాయి. జాతీయ రహదారిపై సరైన లైటింగ్ వ్యవస్థ లేకపోవడంతో దోపిడీ దొంగలు అర్ధరాత్రి వేళ యథేచ్ఛగా సంచరిస్తున్నారు. జాతీయ రహదారిపై వాహనాల్లో తిరుగుతూ ప్రణాళికబద్ధంగా అరాచకాలకు పాల్పడుతున్నారు. జాతీయ రహదారి వెంట ఉన్న చౌటుప్పల్, చిట్యాల, కేతేపల్లి, కట్టంగూర్, నకిరేకల్ తదితర ప్రాంతాల్లో అమర్చిన హైమాస్ట్ లైట్లు నిత్యం మొరాయిస్తుండడంతో చీకట్లు అలుముకుంటున్నాయి.



కేతేపల్లిలో జాతీయ రహదారిపై వెలగని హైమాస్ట్ లైట్లు

అక్రమ దందాలకు హైవే అడ్డా

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి అక్రమ దందాలకు అడ్డాగా మారింది. దేశంలో అత్యంత రద్దీగా ఉండి అనేక రాష్ట్రాలకు అనుసంధానంగా ఉన్న ఈ రోడ్డుపై నిత్యం వేలాది వాహనాలు సంచరిస్తుంటాయి. లక్షలు, కోట్ల విలువైన సరుకు రవాణా జరుగుతుంది. ఇదే తరహాలో హైవేపై అక్రమ దందా వ్యాపారం కొనసాగుతోంది. హైవేపై పోలీసుల భద్రత డొల్లగా ఉండడంతో అక్రమ దందా వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. అర్ధరాత్రి వేళ ఈ అక్రమ దందా రవాణా జోరుగా కొనసాగుతోంది. ఇసుక రవాణా నుంచి గంజాయి స్మగ్లింగ్ వరకు హైవేపై అక్రమ దందా నడుస్తోంది. జాతీయరహదారిపై ఎలాంటి భద్రత చర్యలు చేపట్టకపోవడంతో అక్రమ దందా వ్యాపారులు రెచ్చిపోతున్నారు. అర్ధరాత్రి అయ్యిందంటే చాలు వందకు యాభై లారీల్లో అక్రమ సరుకు రవాణా జరుగుతుందంటే వ్యాపారం ఎలా కొనసాగుతుందో తెలుసుకోవచ్చు. అక్రమ ఇసుక రవాణా, కెమికల్, కలప రవాణా, గ్రానైట్ అక్రమ రవాణా, కల్తీ సరుకుల రవాణాతో పాటు ఆవుల తరలింపు, రేషన్ బియ్యం దందా లాంటి అనేక అక్రమ వ్యాపారాలు హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారి మీదుగా నడుస్తున్నాయి. లారీల్లో సరుకులను తరలిస్తున్నారు. కాగా పోలీసులకు తెలియకుండా ఈ అక్రమ దందా కొనసాగే అవకాశం లేదు. మామూళ్ల మత్తులో ఉన్న పోలీసులు ఈ అక్రమ దందాకు సహకరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.



నామమాత్రంగా నిఘా కెమెరాలు

